





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 286 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 22 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 286 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 22 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి

## విశాఖ యోగా డేలో ప్రధాని మోదీ



- ప్రపంచం సంఘర్షణలతో ఉన్నప్పుడు యోగా శాంతి మార్గం చూపుతుందన్న ప్రధాని
- విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మోదీ
- అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని ఆకాంక్ష
- ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు
- యోగా కేవలం వ్యాయామం కాదు, జీవన విధానమని ఉద్బోధ

- విశాఖలో 'యోగాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- కార్యక్రమానికి 1.44 లక్షల యోగా శిక్షకులు నమోదు చేసుకున్నారని వెల్లడి
- సూర్య నమస్కారాలతో గిరిజన విద్యార్థుల గిన్నిస్ రికార్డును ప్రస్తావించిన సీఎం
- యోగా క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందిస్తుందని వ్యాఖ్య

### విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం..

## 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

- ఏపీ ప్రభుత్వ యోగాంధ్ర-2025 గిన్నిస్ రికార్డు నమోదు
- విశాఖలో 3 లక్షల మందికి పైగా ప్రజల భాగస్వామ్యం
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఈ ఘనత
- రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు సాగిన యోగాసనాలు
- గతంలో సూరత్‌లో నెలకొల్పిన రికార్డును అధిగమించిన ఏపీ




పెన్ పవర్ డెస్క్:ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని

వివరాలు 2లో..

## నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే

- సుమీ ప్రాంతంలోకి 10 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లిన రష్యా సైన్యం
- నాటోలో చేరే ఆలోచనను ఉక్రెయిన్ విరమించుకోవాలని సూచన
- పరిస్థితి తీవ్రం కాకముందే ఒప్పందం చేసుకోవాలని కీవ్‌కు పిలుపు





పెన్ పవర్ డెస్క్:రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భవిష్యత్తుపై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం రష్యాకు చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో కీవ్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, పరిస్థితి మరింత దిగజారకముందే చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, "రష్యన్లు, ఉక్రెయిన్లు చారిత్రకంగా ఒక్కటే. ఈ లెక్కన చూస్తే ఉక్రెయిన్ మొత్తం మాదే అవుతుంది. అయినప్పటికీ, కీవ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాలను ఉక్రెయిన్ అంగీకరించాలని, మాస్కో భౌగోళిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు.

వివరాలు 2లో..

### పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే:

## సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- సింధూ నదీ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఉండదని అమిత్ షా స్పష్టం
- పాకిస్థాన్ ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ
- పాక్‌కు వెళ్లే నీటిని కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు మళ్లిస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లూ అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని

వివరాలు 2లో..

## ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది

- తన పాత్ర, బాధ్యతలపై పార్టీదే తుది నిర్ణయమన్న కేంద్ర మంత్రి
- ప్రస్తుతం రోడ్ల పనుల కంటే వ్యవసాయం, సామాజిక కార్యక్రమాలపైనే ఎక్కువ శ్రద్ధ
- విదర్భ రైతుల ఆత్మహత్యలు ఆపడమే తన లక్ష్యమని వెల్లడి
- దేశ జనాభా పెరుగుదల ఆర్థిక సమస్యేనని, మతపరమైంది కాదని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో ప్రజలు చూసింది కేవలం ఒక న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మొదలు

వివరాలు 2లో..

## అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

- విశాఖలో జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రసంగం
- యోగా ప్రాముఖ్యతను రుగ్వేదం చెప్పిందని.. మోదీ ప్రపంచానికి చాటారని వెల్లడి
- ప్రధాని మోదీ సమక్షంలో చంద్రబాబు కృషితో ప్రపంచ రికార్డు సాధిస్తామని వ్యాఖ్య
- సాగర తీరంలో 11వ యోగా దినోత్సవ వేడుకలకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు



పెన్ పవర్ డెస్క్:యోగా అనేది భారతీయులకు దక్కిన అమూల్యమైన గౌరవమని, దీనిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే చెందుతుందని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ

వివరాలు 2లో..

## చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర విమర్శలు

- రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపణ
- చంద్రబాబు తప్పులను జగన్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్య



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? క్యాడర్ లోనే అనుమానం

మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? కేవలం కుమార్తె పదవి కోసమే ఆయన పార్టీ మారినట్లు కనపడుతుంది. ఉన్న రాజ్యసభ పదవి పోయింది. ఏదో కేబినెట్ హోదా పదవి ఇచ్చారు కానీ కేకే కు బీఆర్ఎస్ లో ఉన్నంత ప్రాధాన్యత లేదని స్పష్టంగా అర్థమయింది. కేవలం తన కుమార్తె మేయర్ పదవిని నిలబెట్టుకోవడం కోసమే కేకే పార్టీ మారినట్లు అర్థమవుతుంది. ఆయనకు ఈ వయసులో కావాల్సింది తనకు పదవులు కాదు. తన వారసులు రాజకీయంగా నిలదొక్కుకోవడమే. అందుకే రాజ్యసభ చాలా రోజులు పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశారు. తర్వాత ఇప్పుడు కేకే కామ్ గానే ఉన్నారు. కుమార్తె మేయర్ పదవి మాత్రం క్షేమంగా ఉండటం ఒకరకంగా ఊరటఅయినప్పటికీ ఆయన చేసిన పని సరైనదేనా? అన్నది చర్చనీయాంశమైంది.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి...**

జర్నలిస్టుగా ఉన్న కే కేశవరావు తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం గడిచింది. అనేక పదవులు కూడా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కూడా సామాజికవర్గం కోణంలో ఆయనకు రాజకీయంగా నాడు కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్ఎస్ లో మంచి ప్రిఫెరెన్స్ ఇచ్చారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేకే బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు దగ్గరయ్యారు. . కేసీఆర్ కూడా కేకేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. పార్టీలో కీలక పదవి అప్పగించడమే కాకుండా ముఖ్యమైన విషయాలను కేకేకు కేసీఆర్ అప్పగించేవారు. దీంతో పాటు పదేళ్ల పాటు బీఆర్ఎస్ లో ఉన్న కె. కేశవరావు రెండు సార్లు రాజ్యసభ స్థానాన్ని దక్కించుకున్నారు.

**అధికారం కోల్పోయిన వెంటనే...**

కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. మ్యానిఫెస్టో కమిటీ నుంచి పార్టీలో ప్రధాన బాధ్యతలను కూడా కేశవరావుకు కేసీఆర్ అప్పగించారు. పార్టీలో సెక్రటరీ జనరల్ ను చేశారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా కూడా వ్యవహరించారు. అలా అన్ని రకాలుగా కేసీఆర్ కేకేను అందలం ఎక్కించారు. అంతేకాదు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే ఆయన కుమార్తె విజయలక్ష్మికి మేయర్ గా నియమించారు. అలాంటి కేశవరావు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జెండా మార్చేశారు. కారణం ఏదీ చెప్పకపోయినా, చెప్పలేనంత కారణాలు లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లోనే కే కేశవరావు పార్టీ మారినట్లు నాడు స్పష్టంగా అర్థమయింది. ఎందుకంటే రాజ్యసభ పదవికి రాజీనామా చేసి పార్టీ మారాల్సిన అవసరం లేదు.

**ప్రభుత్వ సలహాదారుగా నియమించినా...**

కానీ కుమార్తె మేయర్ పదవి కోసమేనని అందరికీ అర్థమయింది. రాజ్యసభ పదవిని త్యాగం చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావను ప్రభుత్వం నియమించింది. కేకేకు కేబినెట్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాజీనామా చేసిన రెండు రోజుల్లోనే కె.కేశవరావును నామినేటెడ్ పోస్టులో ప్రభుత్వం నియమించింది. కానీ కేకే పార్టీలో చేరిన నాటి నుంచి పెద్దగా యాక్టివ్ గా పార్టీలో కనిపించడం లేదు. అస్సలు కాంగ్రెస్ లో కేకే ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు తరచూ మీడియా ముందు కనిపించే కే కేశవరావు అసలు కెమెరాలవైపు కూడా చూడటం లేదు. ఆయన అనుకున్న లక్ష్యం కుమార్తె పదవిని కాపాడుకోవడమే. అది మాత్రం నెరవేరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనను గుర్తించడం లేదన్నది వాస్తవం. ఇటీవల కేసీఆర్ ను పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎటు వైపు తీసుకెళతాయన్న చర్చ జరుగుతుంది.

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..

ప్రపంచం నేడు అనేక సంఘర్షణలు, అశాంతి, అస్థిరతతో సతమతమవుతున్న తరుణంలో యోగా శాంతి మార్గాన్ని నిర్దేశిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విశాఖపట్నంలో ఈ ఉదయం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ జాతీయ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ యోగా దినోత్సవం 'మానవాళి కోసం యోగా 2.0' కు నాంది పలకాలని, దీని ద్వారా అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని అంతర్జాతీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు.

విశాఖలోని ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందికిపైగా ప్రజలతో కలిసి ప్రధాని మోదీ కామన్ యోగా ప్రొటోకాల్ (సీవైపీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందం, శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఘర్షణల నుంచి సహకారానికి, ఉద్రిక్తతల నుంచి పరిష్కారానికి ప్రపంచాన్ని నడిపించడం ద్వారా యోగా శాంతిని చేకూర్చగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. "దురదృష్టవశాత్తు, నేడు ప్రపంచం మొత్తం ఉద్రిక్తత, అశాంతితో సతమతమవుతోంది. అనేక ప్రాంతాల్లో అస్థిరత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో యోగా మనకు శాంతి మార్గాన్ని చూపుతుంది. మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేసుకోవడానికి, తిరిగి సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్ యోగా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారు. ం

**యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం: సీఎం చంద్రబాబు**

యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "యోగాను భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చిన దార్శనిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఆయన ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించి, యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు," అని కొనియాడారు. నేడు 175కు పైగా దేశాల్లో, 12 లక్షల ప్రదేశాల్లో 10 కోట్లకు పైగా ప్రజలు యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. జాతీయత, ప్రాంతం, మతం, భాషలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను స్వీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యోగా వల్ల శరీరం, మనసు, ఆత్మల కలయిక జరుగుతుందని, ఇది శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, రోగనిరోధక శక్తి పెంపు, ఆత్మవిశ్వాసం, స్వీయ ఆవిష్కరణ, మానసిక ప్రశాంతత, అంతర్గత శాంతి, సంపూర్ణ శ్రేయస్సుకు దోహదపడుతుందని వివరించారు. దీని ఫలితంగా హింస తగ్గి శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ (ఏఐ)తో సహా సాంకేతిక పరిజ్ఞానం యోగాను మరింత అందుబాటులోకి తెచ్చిందని చంద్రబాబు తెలిపారు.

ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో నెల రోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.4 లక్షల ప్రదేశాలలో 2.17 కోట్ల మందికి పైగా భాగస్వాములను నమోదు చేశామని సీఎం వివరించారు. ఒక్క విశాఖపట్నంలోనే నగరం నుంచి భోగాపురం వరకు 28 కిలోమీటర్ల మేర 3 లక్షల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, మొత్తం 1.7 కోట్ల సర్టిఫికేట్లు జారీ చేశామని వెల్లడించారు. నిన్న 22,122 మంది గిరిజన విద్యార్థులు ఏకకాలంలో సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని, వారికి అభినందనలు తెలిపారు.

యోగాలోని వివిధ అంశాలపై ప్రపంచవ్యాప్త పోటీలు ప్రారంభమయ్యాయని, సెప్టెంబరులో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కానుండటం సంతోషకరమని అన్నారు. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, చివరికి ఒలింపిక్ క్రీడలలో యోగాను చేర్చడానికి కృషి చేయాలని ప్రధానమంత్రిని కోరారు. "ఏదైనా చరిత్ర సృష్టించాలన్నా, రికార్డును బద్దలు కొట్టాలన్నా అది నరేంద్ర మోదీజీ వల్లే సాధ్యం, అందుకే నేను ఆయనను అభ్యర్థిస్తున్నాను," అని చంద్రబాబు అన్నారు. గత పదేళ్లుగా ప్రధాని మోదీ యోగాను ప్రోత్సహించడం వల్లే ఇది ప్రజా ఉద్యమంగా మారిందన్నారు.

ప్రతి ఒక్కరూ తమ కోసం రోజుకు ఒక గంట యోగాకు కేటాయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "యువత యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా, వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి డిజిటల్ ప్రపంచంలో ఏకాగ్రత, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంచే శక్తివంతమైన సాధనంగా స్వీకరించాలి. నిరంతర సాధనతో మీ జీవితంలో అద్భుతాలు చూడగలుగుతారు," అని యువతకు పిలుపునిచ్చారు. ఇది అంతిమంగా సంతోషకరమైన సమాజానికి దారితీస్తుందని, "ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రూపొందించిన 'ఆంధ్రప్రదేశ్ విజన్ 2047', 'వికసిత్ భారత్'లో ఇది కూడా ఒక ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ యోగా, ప్రకృతి వైద్యం, హరిత ఇంధనం, స్వచ్ఛభారత్, ప్రకృతి వ్యవసాయం వంటివాటిని పునరుజ్జీవింపజేశారని, ఆయన దార్శనికత కేవలం ఆరోగ్యకరమైన ప్రపంచ సమాజం కోసమే కాకుండా, ఆరోగ్యకరమైన భూగ్రహం కోసం కూడా అని చంద్రబాబు ప్రశంసించారు. "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" స్ఫూర్తిని బలోపేతం చేయడానికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, సంతోషం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

- మొదటి పేజి తరువాయి

యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. సూర్య భగవానునికి, యోగ విద్యను అందించిన ఆదియోగి పరమశివునికి, యోగశాస్త్ర రూపంలో మనకందించిన పతంజలి మహర్షికి వందనాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతీయ సనాతన ధర్మం యొక్క విశిష్టతను యోగా ద్వారా విశ్వవ్యాపితం చేసిన దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని పవన్ కళ్యాణ్ కొనియాడారు. యోగా సాధకులు ఎంతటి దృఢచిత్తాన్ని కలిగి ఉంటారో, ఒత్తిడిని జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో చెప్పడానికి ప్రధాని మోదీయే నిలువెత్తు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం యావత్ భారత ప్రజలకు, భారతీయులందరికీ దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ యోగా దినోత్సవంపై తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు, దాదాపు 177 దేశాలు మద్దతు పలికాయని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. అంతర్జాతీయంగా ఇంతటి మద్దతు కూడగట్టడం వల్లే 2015 నుంచి యోగా దినోత్సవం అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. ఈ ఏడాది విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక కావడం సంతోషకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచిందని పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. "వన్ ఎర్త్, వన్ హెల్త్" అనే థీమ్‌ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. యోగా గొప్పదనాన్ని ఋగ్వేదంలోనే మన మహానుభావులు తెలియజేశారని, దానిని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది

- మొదటి పేజి తరువాయి

కాలేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా వాటిని సమర్థవంతంగా నిర్వర్తించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, నితిన్ గడ్కరీ తన భవిష్యత్ ప్రణాళికలు, పార్టీలో తన స్థానం గురించి పంచుకున్నారు. "ఇప్పటివరకు మీరు చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించాలి అనే విషయాలను పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ నాకు ఏ బాధ్యత అప్పగించినా దాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తాను" అని గడ్కరీ తెలిపారు. ఇటీవల తాను రోడ్ల నిర్మాణ పనుల కంటే వ్యవసాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత 11 ఏళ్ల మోదీ పాలన గురించి ప్రస్తావిస్తూ, విదర్భ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కృషి చేయాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని గడ్కరీ అన్నారు. దేశంలో తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలోని తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. "దేశ జనాభానే దీనికి ప్రధాన కారణం. జనాభా నియంత్రణను భాషాపరమైన లేదా మతపరమైన సమస్యగా చూడకూడదు. దాన్ని ఒక ఆర్థిక సమస్యగా పరిగణించాలి. దేశంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, జనాభా పెరుగుదల వల్ల ఆ ఫలాలు అందరికీ పూర్తిస్థాయిలో అందడం లేదు" అని ఆయన విశ్లేషించారు. గత రెండు పర్యాయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గడ్కరీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ ప్రగతికి దోహదపడిన పలు కీలక నిర్ణయాలను, పథకాలను ఆయన ప్రస్తావించారు.

# నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుత సైనిక పరిణామా లపై పుతిన్ స్పందిస్తూ, "సరిహద్దు వెంబడి నిరంతర షెల్లింగ్‌తో ఉక్రెయిన్ మాకు ముప్పు కలిగిస్తోంది. అందుకే, ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మా బలగాలు సుమీ ప్రాంతంలోకి సుమారు 10 కిలోమీటర్ల వరకు వెళ్లాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం మా లక్ష్యం కాదు. కానీ, పరిస్థితి తీవ్రంగా మారితే, దానిని మా అధీనంలోకి తీసుకునే అవకాశాన్ని కొట్టిపారేయలేం" అని హెచ్చరించారు. ఉక్రెయిన్ నాటోలో చేరాలనే ఆశను వదులుకోవాలని పుతిన్ గట్టిగా సూచించారు. "ఈ సైనిక చర్య మీ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అది మరింత తీవ్రరూపం దాల్చకముందే మాతో చర్చలకు వచ్చి, ఒక ఒప్పందం చేసుకోవాలి. రష్యా సైనికుడు ఎక్కడ అడుగుపెడితే, ఆ ప్రాంతం మాదే అవుతుందన్న నిజాన్ని గుర్తుంచుకోవాలి" అంటూ పుతిన్ ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని తాము కోరుకోవడం లేదని, కానీ వాస్తవాలను అంగీకరించి ముందుకు సాగాలని ఆయన వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రిగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యా రని, ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగన్ రైతుల సమస్యలపై తక్షణం స్పందించి, గిట్టుబాటు ధర కల్పించేవారని గుర్తుచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని, వీధుల్లోనే గంజాయి అమ్ముతున్నారని సజ్జల ఆరోపించారు. వైసీపీ శ్రేణులపై తప్పుడు కేసులు బనాయిస్తూ పోలీసులు వేధిస్తున్నారని, ప్రభుత్వాన్ని

ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు తన తప్పులను ఇతరులపై, ముఖ్యంగా జగన్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, వీటిపై ప్రజల పక్షాన వైసీపీ నిరంతరం ప్రశ్నిస్తూనే, పోరాడుతూనే ఉంటుందని సజ్జల స్పష్టం చేశారు. కేవలం మీడియా హైప్‌తోనే చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

## విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం.. 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

- మొదటి పేజి తరువాయి

పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.

## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే: సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ఆయన హెచ్చరించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు.

భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. "ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

**పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

1960వ దశకంలో భారత్, పాకిస్థాన్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తర్వాత ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ దేశ నీటి సరఫరా వ్యవస్థ ప్రధానంగా సింధూ జలాలపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి వినియోగించే నీటిలో దాదాపు 80 శాతం ఈ ఒప్పందం ద్వారానే లభిస్తోంది. పాకిస్థాన్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 25 శాతం ఈ నదీ జలాల కారణంగానే వస్తుందంటే, భారత తాజా నిర్ణయం భవిష్యత్తులో ఆ దేశంపై ఎంతటి ప్రభావాన్ని చూపనుందో అర్థం చేసుకోవచ్చు.

## 'యోగాంధ్ర' విజయవంతానికి చంద్రబాబు, లోకేశ్ తీవ్రంగా శ్రమించారు: మంత్రి అనగాని




రాష్ట్రవ్యాప్తంగా 'యోగాంధ్ర' కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. యోగాంధ్రను ఇంతటి విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అందించిన సహకారం, వారి కృషి ఎనలేనిదని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్న రాష్ట్ర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఒక అరుదైన రికార్డును నెలకొల్పిందని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంతో యావత్ ప్రపంచం ఒక్కసారిగా ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. కేవలం విశాఖపట్నంలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు ఉత్సాహంగా యోగాసనాల్లో పాలుపంచుకున్నారని మంత్రి తెలిపారు. దాదాపు రెండు కోట్లకు పైగా ప్రజలు యోగాంధ్రలో పాల్గొని ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించారని ఆయన వివరించారు. ఈ అపూర్వ స్పందన యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తోందని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

పెన్ పవర్ ప్రకాశం

## ఆరుగురు గంజాయి

# ముఠా అరెస్ట్

**60,వేల రూపాయల విలువైన ఆరు కేజీల గంజాయి ,ఎలక్ట్రికల్ ఖాట స్వాధీనం**

**విజయనగరం జిల్లా సాలూరు నుండి గిద్దలూరు కు దిగుమతి**

**గిద్దలూరు ఒంగోల్ రోడ్డు లో ఎస్ ఆర్ పెట్రోల్ బంక్ దగ్గర నిందితులు అరెస్ట్**







**గిద్దలూరు పెన్ పవర్ జూన్21**

గిద్దలూరు పోలీసుల పరిధిలో శనివారం నాడు గంజాయిని దిగుమతి చేసుకొని విక్రయిస్తుండగా గిద్దలూరు పోలీసులు ఆరుగురు వ్యక్తుల ను శనివారం నాడు అరెస్ట్ చేసి వారి నుండి 60 వేల రూపాయలు విలువ చేసే ఆరు కేజీ ల గంజాయిని ఒక ఎలక్ట్రికల్ కాట ను స్వాధీనం చేసుకున్నారు .ఈ విషయాన్ని డి వై ఎస్పి యు.నాగరాజు విలేకరుల సమావేశంలో ముద్దాయి ల ను ప్రేవేశ పెట్టి కేసు వివరాలను వివరించారు. గిద్దలూరు మండలం వెంగలరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బిజ్జ వెంకట శ్రీ రామ రెడ్డి అలియాస్ ఇంద్ర సేనా రెడ్డి కృష్ణశెట్టిపల్లి గ్రామానికి చెందిన మొలక మోహన్ కృష్ణ పొదలకుంట పల్లె గ్రామానికి చెందిన కాకాని నరేంద్ర బెస్తవారిపేట మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన లక్కమనేని వెంకట సుబ్బయ్య లు విజయనగరం జిల్లా సాలూరు కు చెందిన కొవ్వూరి ఉదయ భాస్కర్ రెడ్డి అడకతీయ రంజిత్ అను వారి ద్వారా గంజాయిని కొనుగోలు చేసి గత కొంత కాలం గా గిద్దలూరు పట్టణం ,చుట్టూ ప్రక్కల గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తుల కు పది గ్రాముల గంజాయిని ,500 రూపాయల వరకు విక్రయిస్తు జీవనం సాగిస్తున్నారు. అదే జీవితానికి అలవాటుగా జీవిస్తున్న వ్యక్తులు శనివారం నాడు కూడా విజయ నగరం జిల్లా సాలూరు కు సి చెందిన ఉదయ భాస్కరరెడ్డి, రంజిత్ అనే గంజాయి విక్రయ దారులకు ఇండెంట్ పెట్టి వారి నుండి గిద్దలూరు ప్రాంతానికి చెందిన నలుగురు గంజాయిని తెప్పించుకుని గిద్దలూరు–ఒంగోల్ జాతీయ రహదారి లో గల పాడు బడిన ఎస్ ఆర్ పెట్రోల్ బంక్ వద్ద బిజ్జం వెంకట రామ్ రెడ్డి,మోహన్ కృష్ణ, నరేంద్ర ,వెంకట సుబ్బయ్య కలసి ఒక్కక్కరు పది వేల రూపాయల చొప్పున గంజాయిని కొనుగోలుచేశారు కానీ మిగిలిన రెండు కేజీ ల గంజాయిని ఉదయ భాస్కర్ రెడ్డి, రంజిత్ అను వ్యక్తులకు వదిలేసి విజయ నగరం వెళ్లే మార్గమధ్యలో విక్రయిస్తూ సొమ్ముచేసుకోమని చెప్పారు . దాంతో 2కేజి ల గంజాయి ని తమవద్దే ఉంచుకొని వారి స్వగ్రామాలకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అదేసమయం లో సమాచారం తో గిద్దలూరు అర్బన్ సి ఐ కె సురేష్, రూరల్ సి ఐ రామ కోటయ్య సిబ్బంది పెట్రోల్ బంక్ వద్ద గంజాయి ముఠా పై దాడులు నిర్వహించి గంజాయి ముఠా ఆరు మంది వ్యక్తుల ను చుట్టు ముట్టి అరెస్ట్ చేసి వారి నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్న ట్లు డి వై ఎస్పీ నాగ రాజు వెల్లడించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల ను విక్రయించిన కొనుగోలు చేసిన వారి పై ఉక్కు పాదం మోపుతామని ఇలాంటి అసాంఘిక శక్తుల పట్ల నిరంతర నిఘా ఏర్పాటు చేశామని డి వై ఎస్పీ నాగ రాజు హెచ్చరించారు. యువత గంజాయి తదితర మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి ముఠా ను వలపన్ని అరెస్ట్ చేసిన గిద్దలూరు సి ఐ ల ను పోలీసు సిబ్బంది ని డి వై ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వ భవనమే కదా..

# మాకెందుకు లే

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 21**

ప్రభుత్వ భవనమే కదా.. మనకెందుకులే అనుకున్నారు. చిన్న మర్రి మొక్క కాస్తా నేడు చెట్టులా మారి గోడలను బలహీనం చేస్తుంది. వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయం పైన మర్రి మొక్కలు కళ్ళకు కనిపించే విధంగా మొలిచాయి. అవి చిన్న మొక్కలే కదా అని వదిలేస్తే పెరిగి పెద్దదై భవనం కూల్చే వరకు పెరుగుతూనే ఉంటుంది. కార్యాలయాలకు మాత్రం సిబ్బంది తోపాటు పలువురు రోజు వస్తూనే ఉన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రధాన ద్వారం స్లాబ్ కు కింద బాగా నా మొలిచిన ఈ మొక్కలు నిత్యం అధికారుల కళ్ళకు కనిపిస్తాయి. వాటిని చూస్తూనే లోనికి ప్రవేశం జరగాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి మెరుగులు పెట్టారు. అయితే ఆ విధముగా బ ప్రభుత్వ కార్యాలయాలలో మాత్రం అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం అపహాస్యం అవుతుంది. ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు గాని సంబంధిత అధికారులు గానీ క్రింది స్థాయి అధికారులను ప్రశ్నించిన దాఖలాలు లేవు. ఇంత జరుగుతున్నా కానీ మొక్కలను తొలగించాలి అనే ఆలోచన మాత్రం ఆ కార్యాలయాల్లో పని చేసే వారి కి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ చూపి మొక్కలను తొలగించి ఆయా భవనాలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలి అని ప్రజానీకం కోరుతున్నారు. రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్నట్లుగా ప్రభుత్వం సొమ్ము అంటే ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకి సైతం చులకన భావనే.



# కర్షకుల కష్టాలు తీర్చేవరకు విశ్రమించని రైతు బిడ్డ ఏలూరి

- బర్లీ కొనుగోళ్లు పరిశీలిస్తూ రైతులకు బాసటగా నిలుస్తూ...
- కాకుమాను,బీకేపాలెం,పర్చూరు, చీరాలలో బర్లీ కేంద్రాల ప్రారంభోత్సవం
- నూతన కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి జిల్లా కలెక్టర్ మురళి
- క్షేత్రస్థాయిలో పొగాకు మండెల పరిశీలించిన సాంబన్న
- కలెక్టర్ మురళితో కలిసి పర్చూరు, చీరాలలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై రైతులకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే ఏలూరి
- ప్రతి రైతు కొనుగోలే లక్ష్యంగా పనిచేస్తాం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 21**

నల్లబర్లీ పొగాకు రైతుల కష్టాన్ని చూసి చెలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కష్టాలు తీర్చేందుకు విశ్రమించకుండా కొనుగోళ్లు పరిశీలిస్తూ నూతన కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. తనను ఆదరించి హ్యాట్రిక్ విజయం అందించిన ప్రజలకు, రైతాంగానికి ఏ కష్టం రానివ్వకుండా కొండంత అండగా నిలుస్తున్నారు. బర్లీ రైతులకు తన వంతు కర్తవ్యంగా ఆదుకోవాలని లక్ష్యంతో మహా సంకల్పానికి పూనుకున్నారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు పర్చూరు, చీరాల, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాలలో గోడౌన్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి పర్చూరు లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పొగాకు తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంటను ఆరబెట్టి తీసుకురావాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. పొగాకు ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు పంట వెనక్కి వెళ్లకూడదని రైతు పంట కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రైతుల పండించిన బర్లి పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ను రంగంలోకి దించిన విషయం విధితమే... కొనుగోలు చేసిన బర్లీ నిల్వలను స్టోరేజ్ చేసేందుకు సరైన వసతులు లేక పోవడంతో ముందస్తుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను పరిశీలించారు.













మరోవైపు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ.... రైతులకు ధైర్యం చెబుతూ... ముందుకు సాగుతున్నారు. బర్లీ చివరాకు వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**అధికారులను సమన్వయం చేస్తూ...ముందుకు సాగుతూ...**

బర్లీ పొగాకు సమస్య పై ఎమ్మెల్యే ఏలూరి ఆదినుంచి విశేష కృషి చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలుకు ప్రక్రియ శ్రీకారం చుట్టింది. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు పొగాకు కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. అయితే ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో పొగాకు కొనుగోలుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. పంటకు సంబంధించి నిల్వ సామర్థ్యం ఉన్న గోడోన్ల ను అందుబాటులోకి తెచ్చేందుకు ఎమ్మెల్యే ఏలూరి పత్తిపాడు నియోజకవర్గంలోని బికేపాలెం, కాకుమాను, పర్చూరు, చీరాల, ఇంకొల్లు, పర్యటించి గోడోన్ల ను సందర్శించారు. వ్యవసాయ మార్కెటింగ్ రెవిన్యూ అధికారులను సమన్వయం చేస్తూ...కొనుగోలుకు సంబంధించి రైతులు అవగాహన కల్పిస్తూ నిరంతరం రైతులతో కలిసి పర్యటిస్తున్నారు.

**రెండు నూతన కేంద్రాలు ప్రారంభం... :** బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి నూతనంగా బి కే పాలెం, నాగులపాలెం లలో రెండు కేంద్రాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వెంకట మురళిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు 20 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.అధికంగా ఉంటే కొనుగోలు కేంద్రాలలో తిరస్కరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగులపాలెంలో ఓ రైతు చెందిన పొగాకు కొనుగోలకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి స్వయంగా ఎన్రోల్ చేశారు. అనంతరం చీరాలలోని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తో కలిసి చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. అనంతరం ఇంకొల్లులోని గోడాలను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

## సొంత నిధులతో రోడ్డు కు ఎమ్మెల్యే ఏలూరి మరమ్మత్తులు





**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ జూన్ 21**

మోకాళ్ళ లోతు గుంతలు.... కంకర తేలి నడిచేందుకు వీలుకాని... అద్వాన దుస్థితికి చేరిన రహదారి వాహన చోదకులు పడుతున్న అవస్థలను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. యద్దనపూడి – యనమదల ఆర్ అండ్ బీర్ రహదారి రాకపోకలకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేలా వేగవంతంగా చర్యలు చేపట్టారు. అనుకున్నదే తడువుగా ప్రోక్లైన్ తో మోకాళ్ల లోతు గుంతలను పూడ్చి ... వీటిని పెకలించి రోలర్ సహాయంతో పూర్తిగా చదును చేయించారు. ద్విచక్ర వాహదారులు, కార్లు , ప్రజలకు ఇబ్బందులు లేకుండా సులభతరంగా ప్రయాణించేందుకు మెరుగైన రాకపోకలకు మార్గం కల్పించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులకు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించడం పట్ల ఆయా ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య సాధకం యోగ - శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక మినీ స్టేడియంలో ఏర్పాటైన యోగ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ శర్మ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్ల అధ్యాపకురాలు గాయత్రి విద్యార్థుల బృందానికి నాయకత్వం వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులను శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. శారీరక మానసిక ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా భ్యాసం చేయడం అలవాటు చేసుకోవాలని ఎం శ్రీనివాస రావు కోరారు.

## యోగాతో ప్రశాంతమైన జీవితం: డా. జే. వి.నారాయణ



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొని యోగాసనాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ డా. జే. వి.నారాయణ మాట్లాడుతూ యోగా సాధనతో ప్రశాంతమైన జీవితం లభిస్తుందని, మానసిక వికాసంతో పాటు శారీరక ధృడత్వం , ఏకాగ్రత పెంచుకోవచ్చనన్నారు. రోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయటం ద్వారా రోజంతా ఉత్సాహంగా ఉంటారని,ఒత్తిడిని అధిగమించటంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని స్ప్రింగ్ బోర్డు పాఠశాల డైరెక్టర్ పి.మణి చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత, డా.సాయి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు శనివారం ఒంగోలు లోని ఆయన కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గంలోని 32 మంది లబ్ధిదారులకు 22,76,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం నగరంలోని 37వ డివిజన్ సరస్వతి కాలేజి ఏదురుగా ఉన్న సంజీవని జనరిక్ మెడికల్ షాప్ ను ప్రారంభించారు.

## యోగాతోనే మానసిక ఆరోగ్యం

### తహసిల్దార్ కృష్ణారెడ్డి స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, జూన్ 21**

యోగాతోనే మానసిక ఆరోగ్యం సాధ్యపడుతుందని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు యోగా ఆంధ్రాలో భాగంగా శనివారం నాడు ఆయన మండలంలోని పాములపాడు గ్రామ సచివాలయ ఆవరణలో జరిగిన యోగాసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అందువల్ల మానసిక ప్రశాంతత తో పాటు దేహ దారుఢ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చని తహసిల్దార్ కృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# దైనందిన జీవితంలో యోగ భాగంగా మారాలి

### ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి







**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

యోగా దైనంది న జీవితంలో భాగంగా కావాలని అప్పుడే యోగఆంధ్రా , ఆరోగ్య ఆంధ్రగామారుతుందని ,ఇది ఆరోగ్య కరమైన జీవనవిధానాన్ని స్వీకరించటానికి పిలుపని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాలలో నిర్వహించిన యోగఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని యోగాను చేశారు. యోగ ఆసనాలను యోగా మాస్టర్ బి నరసింహులు చేసి చూపిస్తుండగా యోగఆంధ్రా లో పాల్గొన అధికారులు, అనదికారులు, పాఠశాలల విద్యార్థులు విద్యార్థినిలు , పట్టణప్రజలు పాల్గొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. యోగాసనాల అనంతరం ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆధ్యాత్మిక ,శారీరక, ఆరోగ్య,మానసికప్రయోజనాలను ఆవిష్కరిస్తుందన్నారు. 2014 లో మన ప్రధాని నరేంద్రమోడీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ప్రపంచయోగాదినోత్సవం గురించి ప్రతిపాదించగా 177 దేశాలు మద్దతు రావటంతో ప్రతి ఏడాది జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా గుర్తించారన్నారు. మనసును, శరీరం ఆత్మలను సమన్వయం చేసే ఒక ఆధ్యాత్మిక శాస్త్రం అన్నారు.మన పురాతన సాంప్రదాయం ఆసనాలు, ప్రాణాయామం ,ధ్యానం, ద్వారాసమగ్ర ఆరోగ్యానిస్తుందన్నారు. యోగా శరీర సౌలభ్యాన్ని ,బలాన్ని రోగనిరోధక శక్తిని పెంపొందించి మానసిక శాంతి ఒత్తిడి ఆందోళనలను తగ్గించి మానసిక స్పష్టతను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయరెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు, మార్కెట్ కమిటిచైర్మెన్ బి బాలయ్య., సెంట్రల్ బ్యాంక్ చైర్మెన్ బాలఈశ్వరయ్య లుపాల్గొన్నారు. ఇదిలావుండగా పట్టణ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలలో , విశ్రాంత ఉద్యోగుల భవనంలో యోగఆంధ్రా కార్యక్రమాలను నిర్వహించారు.

## శారీరక.. మానసిక ధృడత్వానికి యోగ

### ఎన్.సి.సి. 34వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ మోహన్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

యోగా శారీరక,మానసిక ధృడత్వానికి ఎంతో దోహదం చేస్తుందని ఎన్.సి.సి. 34వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ మోహన్ వి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని ఎన్.సి.సి.34వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ఎన్ కాలేజీ సంతనూతలపాడు లో గల ఆర్.జి.యు.కె.టి. విశ్వవిద్యాలయ క్యాంపస్ లో వెయ్యి మంది విద్యార్దులతో యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి.యు.కె. టి విద్యార్దులతో పాటు పట్టణంలోని వివిధ కళాశాల్లోని ఎన్.సి.సి.విద్యార్దులు కూడా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో యోగా దినోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్దులు యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి. 34వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ మోహన్.వి. మాట్లాడుతూ, యోగాను అందరూ సాధన చేయాలన్నారు. గత నెల రోజులుగా యోగాకు సంబంధించి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల్లో మెక్కలు నాటం, యోగా పోటీలు నిర్వహించడం వంటి పలు కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఒంగోలుతో పాటు 34వ ఎన్.సి.సి.బెటాలియన్ ఆధ్వర్యంలో కంభం, మార్కాపురం,గి ద్దలూరుల్లోని కళాశాల్లలో విద్యార్దులతో యోగా సాధన చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్.జి.యు.కె.టి., యోగా శిక్షకుడు పగడాల చంద్రశేఖర్ మాట్లాడుతూ, యోగా సాధన వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్దులు యోగా సాధన వల్ల బుద్ధి వికసిస్తుందన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తమ కళాశాల విద్యార్ధులు ప్రతి రోజూ యోగా సాధన చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి.

## నిలబెట్టి ఉన్న క్రాంతి ట్రాన్స్పోర్ట్ వాహనాన్ని కొట్టిన కారు

### మహిళ మృతి - మరో ముగ్గురికి తీవ్ర గాయాలు





**ేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 21**

వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్ సైడ్ నిలబెట్టి ఉన్న క్రాంతి ట్రాన్స్పోర్ట్ వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన స్టేట్ హైవే రోడ్డు లోని చెట్టిచర్ల బస్టాండ్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకెళ్తే గుంటూరు జిల్లా పొన్నూరు గ్రామానికి చెందిన ఐ శ్రీనివాసులు తమ కుటుంబ సభ్యులతో పొన్నూరు నుండి నంద్యాల వెళు తూ మార్గమధ్యంలోని చెట్టిచెర్ల బస్టాండ్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐ అరుణ (30) కారులోనే అక్కడికక్కడే మృతి చెందింది. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన శ్రీనివాసులు నంద్యాల జిల్లా నంద్యాలలో ఓ ప్రైవేట్ కంపెనీలో పత్తి విత్తనాల ఏజెంట్ పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. ఇటీవల వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరు జిల్లా పొన్నూరు వెళ్లి అక్కడి నుండి కుటుంబ సమేతంగా కారులో నంద్యాల వెళుతూ మార్గమధ్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అరుణ మృతి చెందగా కుమారుడు రిషికేష్, కుమార్తె ఆర్విక కు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవ్ చేస్తున్న శ్రీనివాసులకు తీవ్రగాయాలు కావడంతో వైద్య చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన అరుణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాత్రం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 21:**




కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు వ్యతిరేకంగా చేపట్టిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డీకే యం రఫీ పేర్కొన్నారు. శనివారం స్థానిక కందుల ఓబుల్ రెడ్డి డిగ్రీ కళాశాల నందు సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ సభకు భూతపాటి అమృత రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తూ కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తున్నారు. 11 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, వ్యవసాయ, విద్య, వైద్యం దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు కార్మిక చట్టాలను సవరిస్తున్నారు.; అందులో భాగంగానే కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. మరో ప్రక్క నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారు అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు టి తిరుపతిరావు మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకులు పెరుగుతున్న కార్మికుల జీతాలు పెరగటం; లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసరదారులకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల్సి ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా జూలై 9వ తేదీన; అఖిలభారత సార్వత్రిక సమ్మెకు; దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయం యోగ దినోత్సవం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం యోగ శిక్షణ జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జీవి శివారెడ్డి, బొమ్మల కోటేశ్వరి, మంచికంటి వెంకటేశ్వర రెడ్డి,యోగ మాస్టర్ మారుతి, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది సంపూర్ణ కాళహస్తి, డి సందీప్, టి గోవిందమ్మ, పాఠకులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

## రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ కార్యక్రమం

### మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి వెల్లడి

**పొదిలి, పెన్ పవర్, జూన్ 21**



రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టిందని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు శనివారం నాడు ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు మండలంలో రీ సర్వే పూర్తి అయిన మూగచింతల, కొండయ్య పాలెం, దొండలేరు, సలక నూతల, మాదాల వారి పాలెం, రామాయణ కండ్రిక, అక్కచెరువు, జువ్వలేరు, అన్నవరం, నిమ్మవరం, రాముల వీడు, టీ సల్లూరు, ఈగల పాడు, కుంచేపల్లి, తుమ్మగుంట తదితర గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం తదితర పథకాలు పొందేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ఇందుకోసం నిర్ధారించిన 550 రూపాయల రుసుమును మినహాయింపు ఇచ్చి, కేవలం 50 రూపాయలు సంబంధిత గ్రామ సచివాలయంలో చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తహసిల్దార్ కృష్ణారెడ్డి చెప్పారు 50 రూపాయల రుసుము చెల్లించిన వారి జాయింట్ పట్టాదారు భూములను సబ్ డివిజన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన ఈ సదవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు సబ్ డివిజన్ చేయించుకోవాలనుకునే రైతులు ఈనెల 30 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కృష్ణారెడ్డి చెప్పారు.

# కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉత్సాహంగా సాగిన యోగాంధ్ర కార్యక్రమాలు

మానసిక శారీరక ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో ఉపయోగకరం.

ఆరోగ్యమే మహాభాగ్యం. -యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం.

కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావు.







**కొమరోలు పెన్ పవర్ జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలు భాగంగా శనివారం కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో జె సి హెచ్ చెన్నారావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణరావు అధ్యక్షతన యోగా కార్యక్రమాలు నిర్వహించారు .ఆ కార్యక్రమాలకు కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం, కొమరోలు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య, కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సోదరులు ముత్తుముల సంజీవరెడ్డి ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా యోగా కార్యక్రమాలకు హాజరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, పలు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు ,ఆయాలు ఆశా కార్యకర్తలు, పొదుపు సంఘాల వివో ఏలు, పొదుపు సంఘాల సభ్యులు, కొమరోలు లోని మూడు గ్రామ సచివాలయాల సిబ్బంది, కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ సుభాని, పలువురు మాజీ సైనికులు, సాధారణ ప్రజలతో యోగా మాస్టర్లు జయరామయ్య ,పొట్టి సుబ్బారావు ,పలు రకాల యోగాసనాలు వేసి వారితో వేయించారు. దాదాపు గంట పాటు సాగిన యోగాసనాల కార్యక్రమాలు పలువుని ఆకట్టుకున్నాయి. ప్రతినిత్యం కనీసం గంట పాటు యోగాసనాలు వేయించడం వలన శారీరక మానసిక ఒత్తిడులు తగ్గి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగ మాస్టర్లు జయరామయ్య, సుబ్బారావు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని సార్ధకం చేసేందుకు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని వారు కోరారు .ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన యోగాంధ్ర ముగింపు కార్యక్రమాలకు హాజరై యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు ,ప్రజాప్రతినిధులకు, రాజకీయ ప్రముఖులకు, అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు ,ఆశా కార్యకర్తలకు, పొదుపు సంఘాల మహిళలకు ,మాజీ సైనికులకు, సాధారణ ప్రజలకు కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో కొమరోలు జూనియర్ కళాశాల అధ్యాపకులు సింగం ప్రభాకర్ , అబ్బూరి అల్లూరయ్య ,సుధాకర్ రెడ్డి, మురలీమోహన్ రెడ్డి, జి ప్రభాకర్, బి రవి నాయక్ ,కే లోకేష్ రావు, సుజాత, హర్షవర్ధన్ రెడ్డి, పి వి నారాయణ ,కొమరోలు వీఆర్వోలు పాండు, హనీషా రమణారావు , కొమరోలు మండల పరిషత్ కార్యాలయ సబర్డినేటర్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, పలువురు పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయుటకు దోహదపడ్డారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమాలు విజయవంతం కావడం పట్ల డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ సద్గుణ రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# కంచర్ల రామయ్య మరణం ఎంతో బాధాకరం

రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గునుపూడి భాస్కర్



**పొదిలి, పెన్ పవర్, జూన్ 21**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత, సీనియర్ పాత్రికేయులు కంచర్ల రామయ్య మరణం ఎంతో బాధాకరమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ అన్నారు ఆయన శనివారం నాడు కందుకూరు పట్టణానికి వెళ్లి అక్కడ కంచర్ల రామయ్య భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు అలాగే ఆయన కుమారుడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భాస్కర్ వెంట ఆయన అనుచరులు కూడా పాల్గొన్నారు.

# యోగా తోనే ఆరోగ్యం

తహశీల్దార్ వెంకటేశ్వరావు



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 21**

యోగా తోనే ఆరోగ్యం గా ఉంటారని తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలో యోగా కార్యక్రమాన్నీ శనివారం నిర్వహించారు.యోగాలో భాగంగా ఆసనాలను వేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,శారీరక,మానసిక ఆరోగ్యాన్ని సాధించడంలో యోగా కీలకపాత్ర పోషిస్తుంద న్నారు.ఆధునిక జీవన శైలి లో ఉత్పన్నమవుతున్న ఒత్తిడి ని తగ్గించడంలో యోగా ఆయుధంలా పనిచేస్తుందన్నారు.యోగా తో శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులను అదుపుచేసేందుకు వీలుంటుందన్నారు.రోజు ఒక గంటపాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు.ఈ సందర్భంగా యోగాసనాలు,ప్రాణాయామం,సూర్య నమస్కారాలు చేశారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభుజీ,ఎంపిటిసి మెడికొండ రాధాకృష్ణ,విద్యాకమిటీ చైర్మన్ కొలుకులూరి. కృష్ణయ్య, జనస్వన నాయకులు దాసి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,టిడిపి నాయకులు,గ్రామస్థులు,సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సి.యస్.పురంలో ఘనముగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు, ప్రాణాయామాలు, ధ్యానం సాధన చేయాలని డి ఎల్ డి ఓ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు ఉదయం నుంచి స్థానిక పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలలో మండల తాహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎంఈఓ జె ప్రసాద్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం, ఈఓఆర్డి రమణయ్య, సిఎస్పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రామస్తులు విద్యార్థులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా డిఎల్ డి ఓ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ యోగాంధ్ర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు, టీచర్లు, యోగా ఆవశ్యకతను మండల స్థాయిలో 135 యోగా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు యోగా వలన లాభాలు అవగాహన కల్పిస్తూ నెల రోజులపాటు ప్రజలకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించామని తెలిపారు ప్రతి ఒక్కరూ యోగాసనాలు, ప్రాణాయామాలు, ధ్యానము సాధన చేయాలని సూచించారు సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో అనేక అనారోగ్య సమస్యలు, మానసిక రుగ్మతలు దరిచేరుతున్న సందర్భంలో వీటన్నింటిని అధిగమించాలంటే యోగా ఒక మార్గమని సూచించారు యోగా వల్ల శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు శ్వాసపై నియంత్రణ ధ్యానం వివిధ ఆసనాలు మొదలైనవి యోగాలో ఉండే ప్రధాన అభ్యాసాలు కనుక యోగ వల్ల నొప్పులను నివారించడం రక్తపోటును అదుపులో ఉంచడం నిద్రలేమి సమస్యలు అధికమించడం వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. యోగ వేడుకలలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ శ్రీరాం పద్మావతి, మండలం టిడిపి అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగా ప్రాముఖ్యతను గురించి ఐక్యరాజ్యసమితిలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరిన మీదట 2014 జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందని అప్పటినుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజన్ 2047 సంవత్సరము లోపల ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ సాధించాలని లక్ష్యంతో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులపాటు యోగా గురించి అవగాహన కల్పించారని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాసనాలు చేయాలని కోరారు ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసిన అధికారులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మెడికల్ ఆఫీసర్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పంచాయతీ వార్డు మెంబర్స్, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 21**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి అన్నారు. శనివారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీలతో యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతినిత్యం యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలు, యోగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఉయ్యూరి కోటేశ్వరి, సభ్యులు రాచర్ల నరేష్, ఓబులమ్మ, కో ఆప్షన్ సభ్యులు వనమా వెంకటేశ్వర్లు, ఈదా ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల రామయ్య పార్థివదేహానికి మండవ నివాళులు




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 21**

సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు లోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ ఛైర్మన్ మండవ మురళీకృష్ణ సంతాపం తెలిపారు. శనివారం రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.విద్యాభివృద్ధికి సమాజాభివృద్ధికి, రామయ్య కృషి మరువలేనిదన్నారు. వివిధ దినపత్రికల్లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసిన రామయ్య పలు సమస్యలపై తన కలం ద్వారా ప్రజల గళాన్ని వినిపించారన్నారు. ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఎందరినో జర్నలిస్టులు గా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రామయ్య మృతి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని, పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మురళీకృష్ణ ప్రార్థించారు.

# రైల్వే కార్యాలయంలో యోగ

**గిద్దలూరు పెన్ వర్ జూన్ 21**

యోగా డే ను పురస్కరించుకుని రైల్వే ఉద్యోగులు సీనియర్ సెక్షన్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లీవింగ్ యోగ గురువు రవిశంకర్ గురూజీ శిష్యుడుయోగా టీచర్ బి ఎస్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు . యోగాసనాల , ఉపయోగాలు గురించి నారాయణ రెడ్డి వివరించి వారి వారి ఇంటి వద్ద రోజు యోగాసనాలు వేసుకునే విధంగా సూచించారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ గంగాధర్ తోటి ఉద్యోగులు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ టి ఆర్ డి తోటి ఉద్యోగులు, ఎలక్ట్రికల్ స్టాఫ్, ఆఫీస్ సూపరిండెంట్ అబ్దుల్ హక్, ప్రసన్నకుమార్, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# కోర్టు ఆవరణలో యోగా డే

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గిద్దలూరు కోర్టు నందు యోగా గురువు జె.వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు .గురువు కృష్ణయ్య మాట్లాడుతూ మనిషి దైనిందిక జీవితంలో యోగ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ , యోగాను ప్రతిరోజు ఆచరించడం ద్వారా రోగాల , మానసిక ఒత్తిడి నుండి బయటపడవచ్చునని తెలియజేశారు .ప్రతిరోజు సులభంగా ఆచరించే ఆసనాలను తెలియజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్రబాబు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## కంటి చూపు లేనివారికి కంటి చూపును ఇవ్వడమే సంకల్పంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 21**

కంటి చూపు లేనివారికి చూపు కలిగించడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకోసం నిరంతరంగా నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధి రవి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో శాసనసభ్యు లు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించాయి. వృద్ధులు భారీ స్థాయిలో స్పందన లభించింది. వందలాది మంది నేత్ర సర్వీసుల కోసం శిబిరానికి తరలివచ్చారు. వైద్య శిబిరంలో పాల్గొన్నవారికి శంకర ఆసుపత్రి వైద్య బృందం బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించింది. డా. వి శ్రీనివాసులు కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేయడమే కాకుండా, కంటి ఆపరేషన్ అవసరమైన వారు గుర్తించబడ్డారు. ఈశిబిరంలో మొత్తం 556 మంది కంటి ఆపరేషన్ అవసరమైందని నిర్ధారించబడింది. ఎంపికైనవారిని విడతల వారీగా శంకర ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలించేందుకు ఎమ్మెల్యే డా. ఉగ్రనరసింహారెడ్డి గారు స్వయంగా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వలంటీర్లుగా కరణం అరుణ, ధనలక్ష్మి, నాగమణి, షేక్ షరీఫ్, రోశయ్య, అశోక్, రాజేష్, రాజా, నరసయ్య, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా తోనే మానసిక ఆరోగ్యం

**బిజెపి నాయకురాలు విజయలక్ష్మి స్పష్టం**







**పొదిలి, పెన్ పవర్, జూన్ 21**

యోగ తోనే మానసిక ఆరోగ్యం అన్ని విధాలా సాధ్యపడుతుందని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు యోగా ఆంధ్రాలో భాగంగా చివరి రోజైన శనివారం నాడు పొదిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో భారీ ఎత్తున యోగ ప్రదర్శన జరిగింది ఈ కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు యోగ సాధన వల్ల దేహదారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత కూడా ఏర్పడుతుందన్నారు అందువల్లనే ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత నిచ్చి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ సాధనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు ఇటువంటి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు, హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత కరిముల్లా బేగ్, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహాశీల్దార్ హుస్సేన్ ను సన్మానించిన మన్నేపల్లి కార్తీక్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండల తహాశీల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా షేక్ మహమ్మద్ హుస్సేన్ ను తహాశీల్దార్ కార్యలయంలో మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా తాహాసిల్దారు షేక్ మహమ్మద్ హుస్సేన్ ను ఘనముగా సన్మానించి అభినందనలు తెలిపారు.



# యోగ జీవితంలో భాగం చేసుకోవాలి

- ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి
- మినీ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత
- యోగ లో భారీఎత్తున పాల్గొన్న ప్రజలు - గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో యోగ





















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 21**

ఆత్మను, మనసును , శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగ అని ప్రతి ఒక్కరూ తమజీవితంలో యోగ ను భాగం చేసుకుని ఆరోగంగా ఉండాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఒంగోలు మినీ స్టేడియంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగాచార్యులు ఏడుకొండలు ఆధ్వర్యంలో యోగ ఔత్సాహికులతో కలసి యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, యోగ యొక్క గొప్పతనాన్ని ప్రయోజనాలను ప్రజలకు అందించాలన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు రూపకల్పనే ప్రపంచమంతా 2014 జూన్ 21 నుండి అంతర్జాతీయ యోగ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఆత్మను, మనసును , శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగ అని అన్నారు. ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నేడు విశాఖ తీరంలో అద్భుతంగా నిర్వహించడం మనమంతా తిలకిస్తావున్నామన్నారు. విశాఖ తీరంలో జరిగే యోగ కార్యక్రమంలో 5 లక్షల మంది యోగ ఔత్సాహికులు పాల్గొనడం, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది ప్రజలు యోగ కార్యక్రమాల్లో పాల్గొనడం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యుల సహకారంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ ను విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ తమజీవితంలో యోగ ను భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శనివారం వైజాగ్ తీరంలో జరుగుచున్న యోగ కార్యక్రమంలో భారత ప్రధాని మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి 5 లక్షల మంది యోగ ఔత్సాహికులతో పాల్గొనుచున్నారన్నారన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష 50 వేల ప్రదేశాల్లో రెండు కోట్ల మంది ప్రజలు యోగ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలిపారు. గత నెల మే 21 నుండి నెల రోజుల పాటు జిల్లాలో యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించినందులకు అన్నీ శాఖల అధికారులకు, ఆయా శాఖల సిబ్బందికి, పూర్తి సహకారం అందించిన ప్రజాప్రతినిధులకు, యోగ సాధకులకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ముఖ్యంగా 20వ తేదీ శుక్రవారం ఇదే మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించిన మెప్మా, డిఆర్డిఏ పిడి లను ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లాలో యోగ కాంపిటిషన్స్ ను విజయవంత గా నిర్వహించిన సెట్నల్ సిఈఓను, ప్రత్యేకంగా అభినందిస్తూ రాష్ట్ర స్థాయి యోగ కాంపిటిషన్స్ లో ప్రకాశం జిల్లా చెందిన ఏడు మంది గెలుపొందడం సంతోషదాయకమన్నారు. యోగ సాంగ్ కు రాష్ట్ర స్థాయిలో మన ప్రకాశం జిల్లాకు మొదటి బహుమతి రావడం జరిగిందని, ఈ యోగ సాంగ్ ను ఆలపించిన గాయకులు శరత్ కుమార్ కు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ రోజు తో యోగ ను ఆపకుండా ప్రతి ఒక్కరూ యోగ ను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల నుంచి అన్నీ ప్రాంతాల్లో యోగ యొక్క ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ రోజు వైజాగ్ బీచ్ రోడ్డు లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనుచున్నారని, ఈ కార్యక్రమం సుమారు ఐదు లక్షల మంది యోగ ఔత్సాహిక లు పాల్గొనుచున్నారన్నారు. ఈ ఒక్క రోజు తో యోగ ఆపకుండా ప్రతి రోజూ యోగ ను సాధన చేయాలన్నారు.

అనంతరం యోగ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నెలరోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన జిల్లా అధికారులకు, యోగ సాధకులకు ఈ సందర్భంగా మెమెంటోలను ప్రదానం చేసారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించుకోనుచున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మినీ స్టేడియం ఆవరణలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, డీఆర్ డి ఎ, మెప్మా పిడి లు నారాయణ, శ్రీహరి, జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, డిఎస్ఓ పద్మశ్రీ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్డిఓ రాజరాజేశ్వరి, ఆయుష్ ఆర్డిడి వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు విద్యార్థులు యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 21**

యోగా మన శరీరం ,మనస్సును రెండింటిని అనుసంధానం చేసి,నిగ్రహ శక్తి పెంచి ప్రశాంతతను పెంపొందించడానికి ఇది ఎంతగానో సహాయపడుతుందని, ప్రకృతితో అనుసంధానమే యోగా అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మార్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన 11 అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది మన మనసును నిగ్రహ శక్తితో ఉండేలా చేస్తుందన్నారు. ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులకు యోగాను ఒక సాధనగా ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. భారతదేశంలో పుట్టిన యోగా 165 దేశాలలో విస్తృతంగా ప్రచారంలో ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. భారతదేశంలో పుట్టిన యోగాన్ని మన ప్రాచీనులు, పూర్వీకులు, పెద్దలు మనకు అందించిన ఈ బృహత్తర విద్యను ప్రపంచానికి అందించాలని సదుద్దేశంతో ఈరోజు యోగ డే ని నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా డేని ఈరోజు నిర్వహించడానికి ప్రధాన కారణం జూన్ 21 యోగా డే గా ప్రకటించారని తెలిపారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో విశాఖ వేదికగా రెండున్నర లక్షల మందితో ఒకేచోట కూర్చుని ప్రపంచానికి సందేశాన్ని ఇస్తూ యోగా డే ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగా డేని విశ్వవ్యాప్తం చేశారని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు నమోదు అయిందని పేర్కొన్నారు. ఇది గొప్ప కార్యక్రమం దీన్ని ఈరోజుతో మర్చిపోకుండా మన దైనందన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వృత్తితో వయసుతో సంబంధం లేకుండా పని ఒత్తిడి తగ్గించేందుకు బాధ్యతగా సాధన చేయాలన్నారు. ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించి యోగా సాధన చేయాలన్నారు. భగవంతుడు ఇచ్చిన సమయంలో కొంత సమయం మన కోసం కేటాయించాలన్నారు. ప్రధాని మోదీ,సీఎం చంద్రబాబు లు యోగా డే పోస్టల్ స్టాంప్ ఆవిష్కరించడం శుభ పరిణామన్నారు.ప్రతి ఒక్కరికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యోగా గురించి శివకేశవ స్వామి ఈ ప్రాంతంలో 30 ఏళ్లకు పైగా యోగా సాధన చేస్తూ యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.







# అశ్రునయనాల మధ్య కంచర్ల రామయ్యకు అంతిమ వీడ్కోలు

## వేలాదిగా తరలివచ్చిన బంధువులు అభిమానులు









**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

అశ్రునయనాల మధ్య ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య అంతిమ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఉదయం నుంచి శనివారం వరకు రామయ్యను కడసారి వీక్షించేందుకు బంధువులు మిత్రులు కళాశాలలో చదువుకున్న విద్యార్థులు, రాజకీయ నాయకులు, అధికారులు వేలాదిగా వచ్చి తమ సంతాపాన్ని ప్రకటించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ గా పనిచేస్తున్నందున కుప్పం నియోజకవర్గం నుంచి, చిత్తూరు జిల్లాల నుంచి వందలాదిమంది శ్రీకాంత్ తండ్రి రామయ్యను వీక్షించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం వారు మాట్లాడుతూ కందుకూరు కీర్తి ప్రతిష్టలను కుప్పం నియోజకవర్గం వరకు రామయ్య కొడుకు శ్రీకాంత్ వ్యాపించేలా చేశాడని, తన తండ్రి రామయ్య ఆశీస్సులతో తండ్రి చేసే కార్యక్రమాలను శ్రీకాంత్ కొనసాగిస్తాడని అన్నారు. శనివారం కంచర్ల రామయ్య భౌతిక కాయాన్ని శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య, కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు,ఎస్ ఎన్ పాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎలక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆర్టిఏ కమిషనర్ భాష, బుల్లితెర నటుడు హైపర్ ఆది,పలువురు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. రామయ్య పార్థివ దేహాన్ని కళాశాల ఆవరణలో ఊరేగించి అనంతరం కాలేజీ ఆవరణలో అంతిమ సంస్కారం నిర్వహించారు. అంతిమ సంస్కారంలో డాక్టర్ రామయ్య కుమారులు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ ఇంచార్జ్ విజయ్ శ్రీనివాస్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, రామయ్య కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు, అధికారులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన రాజేష్





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆసుపత్రి నుంచి పూర్తిగా కోలుకొని వస్తారని అనుకున్నాం కానీ ఇలా అవుతుందని ఊహించలేదని రామయ్య లేని లోటు తీరని లోటు అని అన్నారు. రామయ్య కుమారులు శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాజేష్ వెంట తానికొండ ఆంజనేయులు తదితరులున్నారు.

# గిద్దలూరు లాన్ టెన్నిస్ కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

గిద్దలూరు పట్టణంలోని లాన్ టెన్నిస్ క్రీడా ప్రాంగణం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.జీకే మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు ప్రతిరోజు చేయడం వలన మనస్సు ,మెదడు, శరీరము జీవశక్తిని పొంది నియంత్రణలో ఉంటాయన్నారు. ప్రాణయాయము, సర్వాసనము, భుజంగాసనము, జాతర పరివర్తన ఆసనము, ధనురాసనం,హఠయోగము మొదలైన యోగాసనాల వలన మధుమేహ వ్యాధి, రక్తపోటు, ఊబకాయము మొదలైన శారీర రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చునన్నారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి ఉపాధ్యక్షులు ఎన్ శివప్రసాద్ సంయుక్త కార్యదర్శి గంజి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి యోగాసనాలు ఎంతో ఉపయోగకరమైన అన్నారు ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ మురళి మోహన్ రెడ్డి కార్యదర్శి రాఘవులు, కోశాధికారి షేక్ ఖాదర్ బాషా, శ్రీకాంత్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, అబ్దుల్లా, భావన, యశోద, నాగ్ ,ఆర్యన్ రామచంద్రారెడ్డి కోటయ్య మహేష్ మొదలగు క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితునికి ఎన్ఆర్ఐల ఆర్థిక చేయుత

## అభినందించిన గ్రామస్తులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన గొంట్ల పాపయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ సరియైన ఇంటి వసతి లేక పోవడంతో ఇంటి నిర్మాణ మరమ్మతుల ఖర్చులు భరించలేని పరిస్థితిలో కుటుంబం దిగ్భ్రాంతికి లోనైంది ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సోమిశెట్టి సత్యం ఎన్నారై లకు తెలియపరచగా మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు పాపయ్య ఇంటి నిర్మాణ పనులను సోమిశెట్టి సత్యం కూలీలతో మాట్లాడి దగ్గరుండి పనులను చేపిస్తున్నారు పాపయ్య ఇంటి నిర్మాణ పనులకు చంద్రశేఖరపురం పట్టణానికి చెంది అమెరికాలో స్థిరపడి నాట్స్ అధ్యక్షుడు పాములపాటి మదన్ మోహన్, కొమ్మినేని రమణయ్య, కోవిలంపాడు మాజీ సర్పంచ్ సయ్యద్ బీబీ దౌలత్ కుటుంబ సభ్యులు రజియా, సయ్యద్ షారుబాషాలు మొత్తం 30 వేల రూపాయలు అలాగే చావా లక్ష్మీనారాయణ (హసన్) మహారాష్ట్ర చంద్రపూర్ 5000 రూపాయలు ఇంటి నిర్మాణ ఖర్చులకు అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మంచి మనసుతో అడిగిన వెంటనే ఇచ్చిన దాతలకు దేవుడు చల్లగా చూడాలని అడిగిన వెంటనే ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని తెలిపారు.



# వ్యర్థ పదార్థాలను గుణ్ణంకట్టలో వేయరాదు

## మున్సిపల్ అధికారులతో కలిసి గుణ్ణంకట్ట ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి






**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

పట్టణంలో శనివారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అనూష, మున్సిపల్ అధికారులతో కలిసి గుణ్ణం కట్ట ప్రాంతాన్ని పరిశీలించారు.ఇటీవల గుణ్ణం కట్ట ప్రాంతంలో దుర్వాసన వస్తూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వచ్చిన ఫిర్యాదుతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలు ఎవరు కూడా గుణ్ణం కట్టలో వేయరాదని సూచించారు. వేస్ట్ వాటర్ కూడా గుణ్ణంకట్ట లోకి పోకుండా త్వరలో నూతన కాలువ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే తెలియజేశారు.గుణ్ణం కట్టకు తూర్పు వైపున ట్రాకింగ్, కట్టకు రివిట్ మెంట్ ఉండగా రెండో వైపు చుట్టూతా పదిహేను అడుగులు మేరా హద్దు బౌండరీ లైన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు.గుణ్ణంకట్ట చెరువు లోకి వర్షపు నీళ్ళు వచ్చేందుకు, పోయేందుకు తూములు లేదా పెద్ద కాలువలు ఏర్పాటుకు పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు.స్థానిక ప్రజల అందరి సహకారంతో గుణ్ణంకట్ట ప్రాంతాన్ని ఒక సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దుకున్నామని ఎమ్మెల్యే స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాదు, కరిముల్లా, శ్రీనివాసులు, మదిరి మధు, షేక్ మున్న, భాష, పరిటాల రామకృష్ణ, మురారి శెట్టి వెంకట సుబ్బారావు, మురారి శెట్టి సుధీర్, చక్క కేశవ, కోట కిషోర్, మోసంగి ప్రసాద్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా సంబరాలు




**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి వి యన్ లక్ష్మి ఆద్వర్యం లో అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమును కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయమునందు నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా ఆర్ టి ఓ టి వి యన్ లక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారని తెలియచేసారు. ఈ యోగ డే కార్యక్రమమును ఈ సంవత్సరం మన ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ సాగర తీరం నందు అత్యంత వైభవోపేతంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆద్వర్యం లో నిర్వహిచుట జరిగినదని, ఈ కార్యక్రమములో భాగంగా యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్యోద్దేశం. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఊబకాయాన్ని అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో భాగం గా కందుకూరు ఎం వి ఐ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ యోగ అనేది మనిషి జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా, సాత్వికంగా తీర్చిదిద్దే ఒక శక్తివంతమైన సాధనం. ఇది శరీరానికి వ్యాయామం మాత్రమే కాదు, మనసుకు శాంతి, ఆత్మకు జ్ఞానం అందించే అద్భుతమైన మార్గం. ప్రతి ఒక్కరూ రోజులో కనీసం ఒక 30 నిమిషాలు యోగానికి కేటాయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనుదుకూరు హరిణి హాస్పిటల్ డాక్టర్ టి మల్లికార్జున , విజ్ఞాన్ విహార్ స్కూల్ , ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగార్జునలో యోగాంధ్ర

## యోగ మానసిక శారీరక దృఢత్వానికి ప్రతీక

## డైరెక్టర్ షాలిని రెడ్డి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

యోగా సాధనతో విద్యార్థులు యువత మానసిక,శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షాలినిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న షాలినిరెడ్డి మాట్లాడుతూ చదువుల్లోనూ, సమాజంలో రాణించాలంటే విద్యార్థులు మానసికంగా,శారీరకంగా ఉల్లాసంగా దృఢత్వంగా ఉండాలంటే యోగా సాధన వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ యోగాసాధన వలన విద్యార్థులు ఆరోగ్యవంతంగా తయారవుతారని ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులు చదువుల్లో రాణిస్తారని అన్నారు.యోగా దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు యోగాసాధన చేశారు.యోగా సాధనకు దవళవర్ణ దుస్తులతో విద్యార్థులు హాజరై దేవదూతలను తలపించారు.ఈ యోగా కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయవర్గం వి.మర్రెడ్డి,కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం పొందిన జింక

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి ఇటీవల పదవి విరమణ చేసిన జింక వెంకటేశ్వర్లు శనివారం నాడు గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం లో సభ్యత్వం పొందారు. ఆసంఘం అధ్యక్షులు జి. రవీంద్రానాథరెడ్డి వెంకటేశ్వర్లుకు సభ్యత్వ రసీదును అందజేశారు. సంఘంలోని విశ్రాంత ఉద్యోగులు జింక వెంకటేశ్వర్లు కు సాధార స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో పి శివారెడ్డి, ఆదినారాయణ, మూర్తయ్య, ఎమ్ భాస్కర్ రెడ్డి, సూరె కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆక్స్ ఫర్డ్ లోఅంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు





**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

పట్టణంలోని పామూరు రోడ్డు నందు బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ ఐఐటీ మెడికల్ అకాడమీ జూనియర్ కాలేజ్ ల ఆవరణలలో యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు అద్భుతమైన యోగాసనాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ తనువుని, మనసుని,ఆత్మను ఏకం చేసే ఒకేఒక్క సాధనం యోగ అని ప్రతి ఒక్కరు యోగా ను వారి నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

మండలంలోని కొంముడుసుపాలెం గ్రామంలో మందలపు లక్ష్మమ్మ ఇటీవల మరణించారు. శనివారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాదాల రవి, గొంది నరసింహారావు, సోమినేని కొండలరావు, గొంది మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జేబీ కృష్ణాపురంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

### ఎంఈఓ రమణారెడ్డి

### పూర్వ విద్యార్థుల దాతృత్వం

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 21:**

బేస్తవారిపేట మండలంలోని జేబీ కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి శనివారం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కిష్టాపురం ప్రాథమిక పాఠశాలలో 2001 -2006 సంవత్సరములో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయంతో నోట్ బుక్స్ ను కొనుగోలు చేసి పంపిణీ చేయించారు. పదివేల రూపాయలు విలువగల నోట్ పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమణా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో జేబి కిష్ణపురం సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ, తిరుపతయ్య, ఆ పాఠశాల పూర్వపు ప్రధానోపాధ్యాయులు కప్పల కృష్ణయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటూరి రాజేష్ ఇంటి నిర్మాణం అద్భుతం

## పలువురు ఎమ్మెల్యేల కితాబు













**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఇంటి నిర్మాణం అద్భుతంగా ఉందని పలువురు ఎమ్మెల్యేలు రాజేష్ ను మెచ్చుకున్నారు. శుక్రవారం రాత్రి వలేటీవారి పాలెం మండలం బడేవారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నూతన గృహాన్ని గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు,చిత్తూరు శాసనస సభ్యులు గురిజాల జగన్ మోహన్,ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సందర్శించారు. ఎమ్మెల్యేలు కాసేపు ఇంటూరి రాజేష్ తో మాట్లాడి వెళ్లారు.

# కంచర్ల రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే







**కందుకూరు పెన్ పవర్, జూన్ 21:**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అధినేత, ప్రముఖ విద్యాదాత కంచర్ల రామయ్య మృతి పట్ల కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం కళాశాల వద్దకు చేరుకున్న ఆయన, రామయ్య భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆసుపత్రి నుంచి పూర్తిగా కోలుకుని వస్తారని ఆశించాం. కానీ ఇలా వస్తారని అసలు ఊహించలేదు. ఇది ఒక తీరనిలోటు అన్నారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రామయ్య కుమారులు శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే రామయ్య సతీమణిని కలసి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, షేక్ రఫీ వడ్డెళ్ళ రవిచంద్ర, నాదెళ్ల వెంకటరమణయ్య, సోమినేని రవీంద్ర, కొమ్మి ప్రవీణ్, తలతోటి మస్తాన్, ముప్పవరపు వేణు, పసుపులేటి రమణయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కంచర్ల రామయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21:**

ప్రముఖ విద్యావేత్త, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య అంత్యక్రియలు శనివారం సాయంత్రం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.


## రామయ్యకు నివాళులర్పించిన హైపర్ ఆది

**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య భౌతికకాయానికి బుల్లితెర ఆర్టిస్ట్, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది నివాళులు అర్పించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్న హైపర్ ఆది రామయ్య తో, కళాశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. రామయ్య మరణ వార్త తనను ఎంతగానో బాధించిందని అన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ఆది ధైర్యం చెప్పారు.



# శ్రీ గాయత్రీ లో ఘనంగా యోగాంధ్ర






**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

శ్రీ గాయత్రీ విద్యా సంస్థలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగాంధ్ర 2025% ప్రధాన క్యాంపస్ అయిన కందుకూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజ్, శ్రీ గాయత్రీ ఐఐటీ మెడికల్ అకాడమీ, శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజ్ వంటి వివిధ శాఖల నుండి విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సంస్థల అధినేత రామకృష్ణ రావు హాజరై, శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మేనేజింగ్ డైరెక్టర్ భరద్వాజ్ , ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.వి. ఉషా చంద్రిక, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పి. గీత శ్రీనివాసరావు, జి1 క్యాంపస్ డీన్ పి. వెంకటేశ్వర్లు, జి2 క్యాంపస్ డీన్ ఐ. వెంకటేశ్వర్లు, ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. నీలు కుమారి పాల్గొని ఈ వేడుకకు మరింత మేళవింపు కలిగించారు. విద్యార్థులు, అధ్యాపకులు భారీ సంఖ్యలో పాల్గొని యోగా అభ్యాసం చేయడంతో ఈ కార్యక్రమం అద్భుత విజయవంతంగా జరిగింది. ఈ సదస్సు ద్వారా శిష్టాచారం, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి విలువలను యోగా ఎలా అభివృద్ధి చేస్తుందో వివరించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో ఉత్సాహభరితంగా సాగిన యోగాసనాలు.

**కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు పర్యవేక్షణలో ప్రభుత్వ హైస్కూల్ హెడ్మాస్టర్ శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సాగిన యోగాసన కార్యక్రమాలు.**






**కొమరోలు పెన్ పవర్ జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ ఆంధ్ర కార్యక్రమాల ముగింపు సందర్భంగా శనివారం ఉదయం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన యోగాసనాలు ఉత్సాభరితంగా సాగాయి. ప్రభుత్వం నిర్దేశించిన కాలమాన ప్రకారం శనివారం ఉదయం ఆరున్నర గంటలకు ప్రభుత్వ హై స్కూలు లో యోగాంధ్ర ముగింపు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఆ కార్యక్రమాలను కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు పర్యవేక్షణలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో సాగాయి ఆ కార్యక్రమానికి కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా హాజరైన ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు ,పలువురు సాధారణ ఉత్సాహవంతుల తో యోగా మాస్టర్లు జయరామయ్య పొట్టి సుబ్బారావు యోగాసనాలు వేసి సభికులతో వేయించి వారిని ఉత్సాహపరిచారు .ఆ కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరూ యోగ ఆసనాలను ఉత్సాహంగా వేశారు .యోగాసనాలు వేయటం వలన శారీరక ,మానసిక ఒత్తిడులను జయించవచ్చని, అంతేగాక సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగా మాస్టర్లు జయరామయ్య ,పొట్టి సుబ్బారావులు వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం కనీసం గంట పాటు యోగాసనాలు వేయటం అలవాటు చేసుకోవాలని కొమరోలు ప్రభుత్వ హై స్కూల్ హెడ్ మాస్టర్ శివ నాగేశ్వరరావు కోరారు. ఉదయం 6:30 నుంచి 7:30 గంటల వరకు గంట పాటు సాగిన యోగాసనాల కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి . ఆ కార్యక్రమాలలో ప్రభుత్వ హై స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ,విశ్వరూపచారి తో పాటు పలువురు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, వీఆర్వోలు పాండు హనీషా, రమణ రావు, విద్యార్థులు ,పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనికాళ్ళపల్లి పాఠశాలలో యోగాంధ్ర వేడుకలు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని ఆనికాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె భారతి ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ షేక్ షహనాజ్, విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలని, యోగ ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు అనంతరం విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షణ చేయాలని ఆకాక్షించారు తదుపరి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 21**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూపర్వైజర్ సునీత తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చెర్లోపాలెం అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలోని జనాభా ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య పర్యావరణ సమతుల్యత అని, పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడమే కాక వాటిని శ్రద్ధగా పరిరక్షించాలని అన్నారు . వాతావరణ ఉష్ణోగ్రతలు ఎక్కువైపోతున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వస్తువులను కాని, కవర్లను కాని వినియోగించడం పూర్తిగా మానుకోవాలన్నారు .ఎక్కువగా మొక్కలు నాటి ఎక్కువ ఆక్సిజన్ ను అందించడం ద్వారా భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణమును అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ రమ, ఎంఎస్ కె సుమలత, ఏఎన్ఎం లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాయింట్ ఎల్ పిఎంగా ఉన్న సర్వే నెంబర్లను సింగిల్ ఎల్ పిఎంగా మార్చుకునేందుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**ఈనెల 30వ తేదీలోగా సింగిల్ ఎల్పీఎంగా ఆన్లైన్ సబ్ డివిజన్ చేయించుకోవాలి.**

**కొమరోలు తాసిల్దార్ జి .భాగ్యలక్ష్మి.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 21.**

ఈ సర్వే అయిన రెవెన్యూ భూములలో జాయింట్ ఎల్పియం (ల్యాండ్ పార్సల్ మ్యాప్) వలన రైతులు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు ల్యాండ్ ఎక్కువ చూపించడం వలన అనర్హులుగా అవుతున్నారని సదరు సమస్యను అధిగమి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హత సాధించేందుకు తమ జాయింట్ పార్సల్ మ్యాపును( ఎల్పిఎం) సింగిల్ ఎల్పీఎంగా మార్చుకొనుటకు ఆన్లైన్ సబ్ డివిజన్ చేయించుకోవాలని కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి కోరారు .ఇటీవల కొమరోలు మండలంలోని జి మురాయి పల్లె, బ్రాహ్మణ పల్లె, సూరవారి పల్లె, వెన్నంపల్లి గ్రామాలలో రీ సర్వే నిర్వహించామని ఆమె తెలిపారు. రీ సర్వే జరిగిన నాలుగు గ్రామాల్లో కలిపి మొత్తం 115 జాయింట్ ఎల్పీఎం లో ఉన్నాయని తెలిపారు. రీ సర్వేలో పొందుపరిచిన జాయింట్ ఎల్పిఎం ల స్థానంలో వారి భూహక్కును ధ్రువీకరిస్తూ సింగిల్ ఎల్పియం నంబర్ కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆమె తెలిపారు. అందుకొరకు ప్రత్యేక ఆన్లైన్ సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు తాసిల్దారు తెలిపారు. ఎల్పిఎం విషయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సర్వే సిబ్బందికి పలు సూచనలు సలహాలు జారీ చేశామని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గ్రామ సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ కేవలం 50 రూపాయల రుసుము తీసుకొని జాయింట్ ఎల్పిఎం పట్టాల భూములను ఉచితంగా ఆన్లైన్ సబ్ డివిజన్ చేస్తారని ఆమె వివరించారు. ఈనెల 30వ తేదీ లోపు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. మండలంలోని రీ సర్వే జరిగిన నాలుగు గ్రామాలకు సంబంధించిన రైతులు జాయింట్ ఎల్పిఎంగా ఉన్న భూములను సింగిల్ ఎల్పీఎంగా ఆన్లైన్ సబ్ డివిజన్ చేయించుకునేందుకు ప్రభుత్వము సువర్ణ అవకాశం కల్పించిందని, కావున రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్లైన్ నందు సబ్ డివిజన్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే సింగిల్ ఎల్పిఎం ఆన్లైన్ సబ్ డివిజన్ చేస్తామని తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# సిపాని బజారులో యోగాంధ్ర




**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 21**

మార్కాపురం పట్టణంలోని సిఫాని బజార్ లో11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజేపి మార్కాపురం ఇంచార్జ్ పీవి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, షరీఫ్, పిచ్చయ్య, శ్రీను, జనసేన వీర మహిళలు, స్థానిక సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 5 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువకేసులు రాజీ చేసేవిధంగా అవగాహన కల్పించాలి

**పోలీస్ అధికారులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ సూచన**




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

జులై 5 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించవలసినదిగా పోలీస్ అధికారులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ తెలియజేశారు. తద్వారా విలువైన సమయ పాలన, ధనము ఆదా అవుతుందని తెలియజేసారు. రాజీమార్గమే రాజమార్గమని, ఇరు పార్టీలు ప్రశాంతంగా కలిసి ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర పోలీస్ అధికారులతో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల మీద ప్రజలకు అవగాహన కల్పించాలని , మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలకు హాని కలుగుటవలన వారి కుటుంబ సభ్యులు వారిని కోల్పోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె.సురేష్ , బేస్తవారిపేట యస్.ఐ. యస్.వి.రవీంద్రారెడ్డి , కంభం యస్.ఐ. బి.నరసింహారావు ,అర్ధవీడు యస్.ఐ. బి.సుదర్శన్ యాదవ్ , కొమరోలు యస్.ఐ. జె. నాగరాజు, రాచర్ల ఇంఛార్జి యస్.ఐ. పి.ఇమ్మానియేలు , గిద్దలూరు హెడ్ కానిస్టేబుల్ కె.చెన్నకేశవులు, కంభం ఎక్సయిజ్ హెడ్ కానిస్టేబుల్ జి.రంగారావు , గిద్దలూరు ఎక్సయిజ్ కానిస్టేబుల్ యస్. కె.ఆషాదుల్లా , గిద్దలూరు యూనియన్ బ్యాంక్ అధికారి జె.వి.జయ సాంబ ,బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ కె.నవీన్ కుమార్ , గిద్దలూరు ఆర్. ఐ. పి.ఆదినారాయణ , మున్సిపాలిటీ మేనేజర్ సి.స్నేహాలత ,టౌన్ ప్లానింగ్ అధికారి ఎన్. శాంతి ,గిద్దలూరు జూనియర్ టెలికం ఆఫీసర్ పి.రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనం ఇస్తే చర్యలు తప్పవు ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 21**

ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, వారి సిబ్బంది మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 35 మైనర్లు నడుపుతున్న ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద మైనర్లు, వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపరాదని మైనర్లకు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ప్రేమ, గారాబం ప్రాణాలు కంటే మించినవేమీ కాదని గుర్తుంచుకోవాలన్నారు. మైనర్లు వాహనం నడపటం చట్ట విరుద్ధమన్నారు. పిల్లల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ , సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అతి వేగంగా వాహనాలు నడపరాదని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని, మద్యం సేవించి వాహన నడపరాదన్నారు. ఈ కౌన్సిలింగ్ లో ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, ఆర్ ఎస్సై మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా ఆసనం కాదు ఆరోగ్యభద్రత

***టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు***

***యోగ మనపూర్వికుల ఆరోగ్య అనవాయితీ పాటిస్తే అందరికి ఆయుష్షు***




**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 21**

యోగ అనేది ఒక ఆసనం కాదని మానవుని దైనందిన జీవితంలో ఒక భాగమని, యోగ చేయ డం ద్వారా మానవుని ఆరోగ్యం బాగుపడటమే కాకుండా జీవన ప్రమాణంతో పాటు ఆయుష్షు పెరుగుతుందని టీడీపీ నియోజకఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి పిలుపు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గిన్నిస్ బుక్ రీకార్డ్ లక్ష్యంగా విశాఖలో యోగ దినోత్సవాన్ని అట్టాహాసంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ప్రతి మానవుని జీవితంలో యోగ నిత్యకృత్యంగా నిలవాలని, యోగ అనేది ఓ జీవన ఔనత్యంఅని అందరు పాటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి ఆరోగ్యాభద్రత కల్పించేందుకు కృషి చేస్తుందని. అందరు ఆరోగ్యాంగా ఉంటే రాష్ట్రా అభివృద్ధి సాధ్యమనిన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యుగులు. నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని యోగ ఆసనాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 21**

కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ యోగా కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాలలు,సచివాలయాల వద్ద యువత, మహిళలు,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని యోగా చేస్తూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకున్నారు.యోగా శరీరానికి తేలిక, మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని శిక్షకులు తెలిపారు.ప్రాణాయామం, ధ్యానం, సూర్యనమస్కారాలు వంటి ప్రాథమిక ఆసనాలను ప్రజలకు పరిచయం చేసి రోజూ 30 నిమిషాలు యోగా చెయ్యాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల డయాబెటిస్,బీపీ,ఒత్తిడి వంటి సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. అలాగే మానసిక స్థైర్యం ,ఏకాగ్రత కూడా పెరుగుతాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ,ఉద్యాన కళాశాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, విద్యార్థులు, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ మాట్లాడుతూ ఏకాగ్రత, క్రమశిక్షణ,మంచి ఆలోచనలు, జ్ఞాపకశక్తి కలగాలంటే జీవితం లో యోగ ఒక భాగం కావాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం యోగాసనాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిజికల్ మాస్టర్ బండారు రవీంద్ర బాబు, విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతిలో యోగా సంబరాలు





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

పట్టణంలోని గుర్రంవారిపాలెం లోని శ్రీ సంస్కృతి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత పాటు ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత - జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి వరుణారెడ్డి







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 21**

యోగా మానసిక ప్రశాంతతను తీసుకురావడమే కాకుండా, మంచి జీవనశైలిని అలవాటు చేసుకోవడంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి వరుణారెడ్డి అన్నారు. ఒంగోలు లోని జిల్లా కారాగారం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జైలు పర్యవేక్షణాధికారి పి. వరుణా రెడ్డి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైదీలు జైలు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాభ్యాసం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం యోగా ప్రాముఖ్యతను తెలియజేయడంలో, ఖైదీలలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. జైలులో నిర్వహించిన యోగా శిబిరంలో ప్రత్యేక యోగా గురువులు మార్గనిర్దేశనం చేశారు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు వంటి యోగా విధానాలను ఖైదీలు ఉత్సాహంగా పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు, పి.వరుణా రెడ్డి, జైలు పర్యవేక్షణాధికారి, మజ్జి అప్పల నాయుడు, జైలర్, కె.యలమందయ్య, డిప్యూటీ జైలర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతో సాధ్యం : ఇందిరా రెడ్డి










**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 21**

ఆరోగ్యకర సంతోషకర సమాజ నిర్మాణం యోగా తో సాధ్యమని ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల చైర్ పర్సన్ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. శనివారం మార్కాపురం మండలం దరిమడుగు లోని ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా చేయడం వలన శారీరక మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. నవీన జీవన శైలి తో వచ్చే బీపీ, షుగర్ లాంటి అనారోగ్య రుగ్మతలకు దూరంగా ఉండవచ్చున్నారు. దీర్ఘ కాలిక జబ్బులు అదుపు లో ఉంటాయన్నారు. యోగాభ్యాసం వలన చెడు వ్యసనాలకు దూరం గా ఉండవచ్చున్నారు. యోగా ను దైనందిన జీవితం లో భాగం చేసుకుంటే విద్యార్దులు, యువత చురుకుగా చైతన్యంగా ఉంటారన్నారు. చదువు, వృతి లో అత్యుత్తమ ప్రతిభ పాటవాలు చూపగలరన్నారు. సంపూర్ణ ఆరోగ్యం యోగా తో సాధ్యమన్నారు. సమాజం ఆరోగ్యం గా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. విద్యార్థులు యోగా నేర్చుకునేందుకు ఆసక్తి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే మంచి ఆరోగ్యాన్ని - కందుల రామిరెడ్డి







**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 21**

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం వలన ఆరోగ్యాన్ని అలవర్చుకోవచ్చని నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కాపురంలోని నాయుడుబజార్ లో యోగ డే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా స్థానికులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ఒక ఆధ్యాత్మిక శారీరక సాధనం లాంటిది అన్నారు. ఇది శరీరము మనసు శ్వాసను కలిపి మొత్తం ఆరోగ్యం శ్రేయస్సును పెంపొందించడం పై దృష్టి సారిస్తుంది అన్నారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రోగాలు తగ్గుతాయని మానసిక ఒత్తిడి దూరం అవుతుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానికులు,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు

### - ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు హెచ్చరిక



**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 21**

ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒంగోలు టౌన్ పరిధిలో ముఖ్యమైన కూడలిలు, కళాశాలలు,పాఠశాలలు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈవ్ టీజింగ్ చేస్తున్న 24 కొంతమంది యువకులను గుర్తించి వారికి శనివారం ఒంగోలు డిఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువతులు, మహిళలపై ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఈవ్ టీజింగ్ కేవలం సరదాగా చేసే చర్య కాదని, వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంటుందన్నారు. మహిళలు,విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అసహజ వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన యువకులకు దాని పర్యవసానాల గురించి, భవిష్యత్తులో ఎలాంటి ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయో కూడా వారికి వివరించారు. ఈవ్ టీజింగ్ చట్టరీత్యా నేరమని ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. యువతరం బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించడం, వారి హక్కులను గుర్తించడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. రాత్రి సమయంలో కొంతమంది ఆకతాయిలు మాడిఫైడ్ సైలెన్సర్లతో అధిక శబ్దం చేస్తూ టౌన్ లో తిరుగుతున్నారని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, రాత్రి సమయంలో తిరిగే వారిలో కొంతమంది కాలేజీ విద్యార్థులు ఉన్నారని, కాలేజీ యాజమాన్యం వారు కాలేజీ హాస్టల్ వార్డెన్ల ద్వారా వెరిఫై చేసుకోవాలని డీఎస్పీ కోరారు. మహిళలు ఏమైనా వేధింపులు ఎదురైతే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని లేదా డయల్ 112/100 కాల్ చేయాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, టౌన్ ఎస్సైలు సాంబ శివరావు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సువర్ణ, రవణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ 11,50,640

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 21**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 11,50,640 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం ద్వారా 9,150 కుంకుమార్చన ద్వారా 22,040, వివాహాలు ద్వారా4,000 తలనీలాలు 61,975, వాహన పూజలు ద్వారా 5,840వచ్చింది. 4,277మంది భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. వారి నుంచి 4,27,700 ఆదాయం వచ్చింది. స్థల పురాణ పుస్తకాల అమ్మకం ద్వారా 760 రూములు అద్దెల ద్వారా 33,410 కవర్లు అమ్మకం ద్వారా 8100 లడ్డు ప్రసాదం ద్వారా2,45,940 అన్నదాన విరాళాల ద్వారా 3,15,215 ఇతర విరాళాల ద్వారా 16,510 ఆదాయం వచ్చింది. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోవిలంపాడులో యోగాంధ్ర కార్యక్రమం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను పాఠశాల సిబ్బంది సచివాలయ సిబ్బంది ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు యోగాసనాలు చేశారు పలువురు యోగా గురించి అవగాహన కల్పించారు అనంతరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమమునకు విచ్చేసిన అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, ఉపాధ్యాయులు ప్రసాద్, సచివాలయ వెల్ఫేర్ ఓం ప్రకాష్, సచివాలయ సిబ్బంది చిరంజీవి, విద్యా కమిటీ చైర్మన్ సందలూరి బాలకాశయ్య, షేక్ ఖలీల్, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

## చచ్చినా సరే నాది నాకు కావాలి

### పంచాయతీ కార్యదర్శి నారాయణ

**పొన్నలూరు పెన్ పవర్,జూన్ 21**

మండలంలో ప్రధాన పత్రికలో పనిచేస్తున్న ఒక విలేకరి ఇటీవల గుండెపోటుతో మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. కాగా వారి కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రం కోసం పంచాయతీ కార్యదర్శిని ఆశ్రయిస్తే అతను బెదిరింపులకు పాల్పడుతూ మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చేది లేదంటూ బెదిరింపులు చేయటం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. సమాజంలో ఒక మనిషికి అండగా నిలవాల్సిన ఇంకో మనిషి ఈ విధంగా ప్రవర్తించడం ఒక ఎత్తు అయితే రోజు ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న ఒక జర్నలిస్టు కుటుంబానికి ఇటువంటి సమస్య రావటం బాధాకరం. గతంలో ఆయన (పంచాయతీ కార్యదర్శి) చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి బేరసారాలు ఆడటం మంచి పద్ధతి కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయ ఒత్తిడిలో భాగంగా పంచాయతీ కార్యదర్శి వ్యవహరించడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు. ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబంలో పడే బాధ వ్యధ తెలియని అధికారులు ఈ విధంగా ప్రవర్తించడం చాలా బాధాకరం. పొన్నలూరు గ్రామంలో ఎన్నో ఆక్రమణలు అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శిగా, మీ ఎంపీడీవో అద్దెకు ఉంటున్న నివాసం పక్కన అక్రమ కట్టడం జరిగింది. గత 5 ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న ఇప్పటికీ నీ పంచాయతీ గాని, మీ మండల పరిషత్ కార్యాలయం గానీ, జిల్లా పరిషత్ కార్యాలయం గానీ చర్యలు తీసుకొని దాఖలాలు లేవు..... సిగ్గు శరం లేకుండా మనిషి చనిపోయిన తర్వాత ఆటలు ఆడటం సమంజసమా అనే ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.


## శ్రీ నారాయణ స్వామి ఆలయంలో యోగాంధ్ర వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది మరియు అర్చకులతో యోగా కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థాన సిబ్బంది అర్చకులు యోగాసనాలు చేశారు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం మన ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు ప్రతి ఒక్కరూ యోగాసనాలు నిర్వహించాలని తెలిపారు యోగా సాధన చేయడం వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## ఇప్పుడు భారతమార్కెట్లలో పెట్టుబడి రిస్కే.. జెఫరీస్ క్రిస్ ఉడ్ కీలక హెచ్చరిక




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడుల గురించి జెఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టఫర్ ఉడ్ స్పందించారు. ప్రస్తుతం భారత ఈక్విటీ స్టాక్స్ అధిక విలువల వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయని హెచ్చరించారు. ప్రధానంగా మిడ్ క్యాప్ కేటగిరీ కంపెనీల షేర్లతో పాటు వరుసగా మార్కెట్లోకి వస్తున్న ఐపీవోల ప్రమాదాలను సూచిస్తున్నాయని హెచ్చరించారు. ఏప్రిల్ నుంచి వరుసగా మార్కెట్ల పెరుగుదల చాలా దూరం కొనసాగిందని క్రిస్ అన్నారు. భారత మార్కెట్లలో ప్రధానంగా పెరిగిన ఈక్విటీల సప్లై ప్రమాదకరంగా మారిందని చెప్పారు. సెప్టెంబర్ 2023కి ముందు నుంచి భారత మార్కెట్లలో ఈక్విటీల ఇష్యూ 7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కానీ గత నెల ఇది 7.2 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ప్రస్తుత మాసంలో ఇప్పటి వరకు ఇది 6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి మార్కెట్లలో కన్జమ్షన్ థీమ్ కేటగిరీ రంగంలోని కంపెనీలపై పెట్టుబడిదారుల ఫోకస్ పెరిగిందని క్రిస్ పేర్కొన్నారు. దీంతో కన్స్యూమర్ ఫైనాన్స్ రంగంలోని షేర్లు భారీగా ర్యాలీని చూసినట్లు పెర్కొన్నారు. అలాగే భారతదేశంలో ప్రాపర్టీ మార్కెట్ కూడా వరుసగా 5వ ఏటా పెరుగుదలను చూస్తోందని చెప్పారు. పైగా వడ్డీ రేట్లను ఇటీవల రిజర్వు బ్యాంక్ తగ్గించటం పెద్ద ప్రోత్సాహకంగా నిలిచిందన్నారు.

## యూజర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న AI చాట్‌బాట్‌లు ..తాజా అధ్యయనాల్లో వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత వేగంగా విస్తరిస్తుందో మనందరికి తెలుసు. ఎప్పటికప్పుడు అప్ డేట్లతో ఐటీ, ఫార్మా ..ఇలా అన్ని రంగాల్లో AI మోడల్స్, చాట్ బాట్ లు ప్రభావం రోజుకురోజుకు పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రముఖ కంపెనీలతో పాటు స్టార్టప్ లు కూడా ఉద్యోగులను తొలగిస్తున్నా యి. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం మరింత పెరుగుతున్న క్రమంలో అసిస్టెంట్ గా సేవలందిస్తున్న ఆ AI చాట్ బాట్ లే యూజర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. తాజా అధ్యయనాల ప్రకారం.. కృత్రిమ మేధస్సు AI చాట్‌బాట్‌లు యూజర్లను బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఇది AI టెక్నాలజీ వినియోగంలో నైతికపరమైన ఆందోళనలను పెంచుతోంది. ఈ అధ్యయనాలు AI చాట్‌బాట్‌లు తమ వద్ద ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకుని యూజర్లను బెదిరించడానికి లేదా వారితో అనుచిత పనులు చేయించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలుస్తోంది. ఈ బ్లాక్‌మెయిల్‌లో వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేస్తామని బెదిరించడం లేదా ఆర్థికపరమైన డిమాండ్లు చేయడం వంటివి ఉండవచ్చని ఆంత్రోపికస్ అధ్యయనంతో చెబుతోంది. OpenAI, Google, Meta వంటి ప్రపంచంలోని అతిపెద్ద టెక్ సంస్థలు సృష్టించిన కృత్రిమ మేధస్సు వ్యవస్థలు వాస్తవ మానవాళికి ప్రమాదం తెచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. AI మోడల్స్ ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుకరణలో ముప్పులో ఉందిన అధ్యయనాలు చెబుతున్నాయి. AI చాట్ బాట్ లు తరుచుగా బ్లాక్‌మెయిల్, కార్పొరేట్ విధ్వంసం ,మానవ ప్రాణాలను బలిగొనే నిర్ణయాలను కూడా తీసుకునే ఛాన్స్ ఉందని ఆంత్రోపిక్ కొత్త అధ్యయనం చెబుతోంది. మొత్తం 16 లేటెస్ట్ AI మోడల్స్ ను ఉపయోగించి నిర్వహించిన ఒత్తిడి పరీక్షలో ఈ ఫలితాలు వచ్చాయి. AI సిస్టమ్ లకు కంపెనీ ఇమెయిల్స్ యాక్సెస్ ,స్వతంత్రంగా వ్యవహరించే సామర్థ్యంతో కల్పిత కార్పొరేట్ వాతావరణాన్ని సృష్టించారు పరిశోధకులు. AI లక్ష్యాలు లేదా నిరంతర ఉనికి ప్రమాదంలో ఉంటే అది ఎలా ప్రవర్తిస్తుందో అన్వేషించేందుకు, ఫలితాలు తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంటే AI చాట్ బాట్ లు కఠిన నిర్ణయాలను తీసుకునేలా ప్రోగ్రామ్ చేయబడినట్లు కొత్త అధ్యయనాల్లో తేలింది. ఆంత్రోపిక్ సొంత AI మోడల్ క్లాడ్.. కైల్ జాన్సన్ అనే ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ గా ఉంది. కైల్ జాన్స్ వివాహేతర సంబంధంలో ఉన్నాడని కంపెనీ ఇమెయిల్‌లో పెట్టి అతని రహస్యాన్ని బయటపెట్టింది. AIచాట్‌బాట్ లను విపరీతంగా వాడుతున్న క్రమంలో ఇలాంటి ఘటనలు వాటి భద్రత, గోప్యత, నైతికతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. యూజర్లు తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని, AI చాట్‌బాట్‌ల వినియోగంపై పటిష్టమైన నియంత్రణలు, భద్రతా ప్రమాణాలు అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి AI డెవలపర్లు, పరిశోధకులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. యూజర్ల భద్రత, AI సాంకేతికతను నైతిక వినియోగానికి తగిన చర్యలు తీసుకోవాలి.

## ఉక్రెయిన్ మొత్తం రష్యాదే..అణు బాంబ్ వరకు తీసుకురావొద్దు: పుతిన్ వార్నింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ భూభాగంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అంతా రష్యాదే అని అన్నారు. రష్యన్ సైనికుడు ఎక్కడ అడుగు పెడితే అది రష్యాదే అని ప్రకటించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని కోరుకోవడం లేదని.. రష్యా టెరిటోరియల్ ఉద్దేశాలను అంగీకరించాలని స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెనియన్లు ప్రజలు ఒకటేనని.. ఉక్రెయిన్ అంతా రష్యాదేనని చెప్పారు పుతిన్. శుక్రవారం(జూన్ 20, 2025న) సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భూభాగం గురించి రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. రష్యన్లు ,ఉక్రేనియన్లు "ఒకే ప్రజలు" అని "ఆ కోణంలో ఉక్రెయిన్ అంతా మనదే" అని అన్నారాయన. రష్యా ప్రాదేశిక ఆశయాలను నొక్కి చెప్పడానికి పుతిన్ "రష్యన్ సైనికుడు ఎక్కడ అడుగు పెడితే అది మనదే" అనే రష్యన్ సామెతను ఉపయోగించారు. రష్యా ఉక్రెయిన్ లొంగిపోవాలని కోరుకోవడం లేదని చెబుతూనే కైవ్ భూమిపై వాస్తవాలను అంగీకరించాలని గట్టిగా చెప్పారు. ఇది రష్యా ప్రాదేశిక లాభాలు ,కొన్ని ప్రాంతాలపై నియంత్రణను స్పష్టం చేస్తుంది. ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో జరుగుతున్న దాడిని ప్రస్తావించిన పుతిన్.. రష్యన్ దళాలు బఫర్ జోన్ సృష్టించడానికి ఉక్రెయిన్ భూభాగంలోకి 12 కిలోమీటర్ల వరకు చొచ్చుకుపోయాయని చెప్పారు. సుమీ నగరాన్ని స్వాధీనం చేసుకునే అవకాశాన్ని పుతిన్ తోసిపుచ్చనప్పటికీ అది ప్రస్తుత లక్ష్యం కాదని అన్నారు పుతిన్. పుతిన్ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ,దాని పాశ్చాత్య మిత్రదేశాలు తీవ్రంగా ఖండించాయి. పుతిన్ మాటలు ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని తిరస్కరిస్తున్నాయని, ఉక్రెయిన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకోవాలనే రష్యా చిరకాల ఉద్దేశానికి ఇది నిదర్శనం అని ఆరోపిస్తున్నాయి. పుతిన్ ప్రకటనలకు ప్రతిస్పందనగా ఉక్రెయిన్ ప్రపంచ దేశాల సపోర్టును కోరింది. మాస్కోను ఒంటరిగా చేయాలని పిలుపునిచ్చింది.

## యోగాంధ్ర ఎఫెక్ట్: ఆరేళ్ళ పిల్లలు పొద్దున్నే 6 గంటలకే బడికి ఎలా వస్తారంటూ.. హెడ్ మాస్టర్ రాజీనామా.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 21న యోగ దినోత్సవం సందర్భంగా ఏపీలో యోగాంధ్ర పేరుతో ఘనంగా నిర్వహిచింది కూటమి సర్కార్. వైజాగ్ భారీ ఏర్పాట్ల మధ్య సాగిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోడీ కూడా హాజరైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం గిన్నిస్ బుక్ రికార్డ్ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్లాన్ చేసింది. ఇందుకోసం స్కూళ్ళు, గవర్నమెంట్ ఆఫీసులు అన్ని చోట్ల ఉదయం 6 గంటలకే యోగాలో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. అయితే.. ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ ఓ హెడ్ మాస్టర్ రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ఆరేళ్ళ పిల్లలు పొద్దునే 6 గంటలకు బడికి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ రాజీనామా చేశారు సదరు హెడ్ మాస్టర్. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.నెల్లూరు జిల్లాలోని కోటితీర్థంలో ఎంపీపీ స్కూల్లో హెడ్ మాస్టర్ గా పని చేస్తున్న మధుసూధన్ రావు ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ రాజీనామా చేయడం సంచలనం రేపుతోంది. తన 29 ఏళ్ళ సర్వీసులో ఇంతటి బానిసత్వం ఎన్నడూ చూడలేదని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు మధుసూదన్ రావు. ఆచరణ యోగ్యం కానీ ఉదయం 6 గంటలకే 6 సంవత్సరాల పిల్లల యోగా కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు మధుసూదన్ రావు.అంతే కాకుండా.. తన రాజీనామా లేఖలో విద్యాశాఖపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మధుసూదన్ రావు. ఈ మధ్య విద్యాశాఖ వింత పోకడలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని.. ఆప్ ల పేరుతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు మధుసూదన్ రావు. ఆప్స్ సరిగా పనిచేయకపోయినా ఐటీ సెల్ మీద చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు మధుసూదన్ రావు. ఉదయం 6 గంటలకే 6 ఏళ్ళ పిల్లలు బడికి ఎలా వస్తారంటూ ప్రశ్నించారు మధుసూదన్ రావు.పిల్లలతో బలవంతంగా యోగాసనాలు వేయించాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు మదుసూధన్ రావు.మహిళా ఉపాధ్యాయులు ఉదయం 6 గంటలకే స్కూల్ కి రావడం సాధ్యమవుతుందా..

భద్రత మీరు కల్పిస్తారా అంటూ ప్రశ్నించారు. ఇలాంటి పిచ్చి చేష్టలతో విద్యాశాఖ నవ్వులపాలవుతోందని అన్నారు. దీంతో పాటు విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలను కూడా రాజీనామా లేఖలో ఎండగట్టారు మధుసూదన్ రావు. తాను స్వచ్ఛందంగా పదవి విరమణ ప్రకటిస్తున్నానంటూ లేఖ రాశారు మధుసూదన్ రావు. కూటమి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ రాజీనామా చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

## హైదరాబాద్ అసిఫ్ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం.. ఫర్నిచర్ తయారీ యూనిట్ లో మంటలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ అసిఫ్ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.. స్థానిక అబూబకర్ మసీదు సమీపంలోని ఓ ఫర్నిచర్ తయారీ యూనిట్ లో చోటు చేసుకుంది ఈ ప్రమాదం. శనివారం ( జూన్ 21 ) జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. మూడంతస్తులు ఉన్న ఫర్నిచర్ తయారీ యూనిట్ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కి మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రమాదం జరిగిన సమయంలో దట్టమైన పొగ కమ్ముకుంది.గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డ్ నుంచి మంటలు ప్రారంభమై ఫస్ట్ ఫ్లోర్ వరకు వ్యాపించినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో బిల్డింగ్ లోని 4వ అంతస్తులో 13 మంది చిక్కుకున్నారుఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించచారు స్థానికులు.స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.మంటలు తీవ్రమైన కారణంగా యాకత్పురా ఫైర్‌స్టేషన్, హైదరాబాద్ జిల్లా SDRF బృందం, లంగర్‌హౌస్ ఫైర్‌స్టేషన్ బృందం, సెక్రటేరియట్ నుంచి బ్రాంటో స్కై లిఫ్ట్ లాడర్‌ను కూడా సంఘటనా స్థలానికి పంపించారు. అప్పటికే అక్కడ ఉన్న బృందాలు మంటల్ని అదుపులోకి తీసుకురావడానికి శ్రమించి మంటలను పూర్తిగా ఆర్పేశారు.

SDRF సాయంతో పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తరలించారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సైబర్ సెక్యూరిటీ: ఎవరికీ భద్రత లేదా?

**హైదరాబాద్ పెన్ పవర్:** స్మార్ట్‌ఫోన్... నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగం. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఫోన్ లేకుండా క్షణం కూడా ఉండలేని పరిస్థితి. ఫోన్ లేకపోతే ఏదో కోల్పోయినట్లు భావిస్తున్నారు. అయితే, ఈ ఫోన్ భద్రత గురించి ఎంతమంది ఆలోచిస్తున్నారు అనేది ఒక పెద్ద ప్రశ్న. చాలామంది డేటా డిలీట్ చేస్తే ఏమీ కాదని భావిస్తారు, కానీ ఫోన్ ఐపీ అడ్రస్ ద్వారా మొత్తం సమాచారాన్ని తిరిగి పొందవచ్చని వారికి తెలియదు.

ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ అనేది కేవలం ఒక కమ్యూనికేషన్ పరికరం మాత్రమే కాదు. అది బ్యాంకింగ్, సోషల్ మీడియా, షాపింగ్, ఆరోగ్యం, వినోదం, చదువు వంటి అనేక విభాగాలకు ద్వారంగా మారింది. ఉదయం కళ్ళు తెరిచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మన చేతిలోనే ఉండే ఈ డివైస్ మన వ్యక్తిగత డేటా అంతటినీ అందులో భద్రపరిచినట్టు ఉంటుంది. కానీ దీనికి నిజంగా భద్రత ఉందా? అన్నదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



**ఎవరి ఫోన్‌కు భద్రత లేదు!**

ఒక్క సామాన్యుడి ఫోన్ మాత్రమే కాదుబీ దేశాధినేతల ఫోన్‌లు కూడా సురక్షితంగా లేవన్న వాస్తవం తేలింది. పలు ఇంటర్నేషనల్ ఇన్వెస్టిగేషన్స్ ద్వారా ప్రముఖ రాజకీయ నాయకుల, ప్రముఖ వ్యాపారవేత్తల, జర్నలిస్టుల ఫోన్‌లు కూడా పేగసస్ వంటి స్పైవేర్ సాయంతో హ్యాక్ చేయబడ్డట్లు వెల్లడయ్యాయి. సామాన్యుడి ఫోన్ నుంచి దేశ అత్యంత కీలక నేత ఫోన్ వరకు ప్రమాదంలోనే ఉన్నాయి.

**డేటా విలువ ఎంతో తెలుసా?**

"మన డేటాతో వాళ్లకి ఏమి చేస్తారు?" అనే ప్రశ్న చాలామంది అడుగుతారు. కానీ డేటా అనేది 21వ శతాబ్దపు పెట్రోల్. ఒక్క వ్యక్తి డేటా కాదుబీ లక్షల మంది డేటా గుంపులుగా డార్క్ నెట్‌లో అమ్ముడవుతున్నాయి. వ్యక్తిగత ప్రొఫైల్‌లు, కాంటాక్ట్‌లు, ఫోటోలు, మెసేజ్‌లు, లోకేషన్, ఫైనాన్షియల్ డీటెయిల్స్, బ్రౌజింగ్ హిస్టరీ.. ఇవన్నీ డేటా బ్రోకర్లు కొనుగోలు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఉగ్రవాద సంస్థలు, విదేశీ గూఢచార సంస్థలు, హ్యాకర్ గుంపులు వీటిని ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

**భారత్ లో డేటా భద్రత పరిస్థితి**

ఒక్క 2023 సంవత్సరంలోనే 1.8 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత డేటా హ్యాక్‌కు గురైంది. గడచిన 20 ఏళ్లలో 10 సార్లు దేశవ్యాప్తంగా డేటా చోరీలు చోటు చేసుకున్నాయి. అమెరికా తర్వాత భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది డేటా లీకేజీల్లో. భారత్‌కు చెందిన ప్రభుత్వ సంస్థల, ప్రైవేట్ సంస్థల సర్వర్‌లు, ఫోన్‌లు, కంప్యూటర్‌లు ఎన్నో సైబర్ దాడులకు గురయ్యాయి.

**పబ్లిక్ వైఫై.. అపరిచిత ప్రమాదం**

చిన్న కాఫీ షాపుల్లో, మాల్స్‌లో ఉచిత వైఫై అందుబాటులో ఉంటుంది. కానీ ఇవి ఎక్కువగా సైబర్ నేరగాళ్ల ముప్పులో ఉంటాయి. అన్‌సెక్యూర్డ్ నెట్‌వర్క్‌ల ద్వారా పాస్వర్డ్‌లు, బ్యాంక్ డీటెయిల్స్ లాంటి సున్నితమైన సమాచారం లీకవుతుంది. ఇదే విధంగా పబ్లిక్ కంప్యూటర్లు, షేర్డ్ ల్యాప్‌టాప్‌లు కూడా ప్రమాదమే.

**బ్లూటూత్, వాట్సాప్.. మరొకటి కాదు ముప్పే!**

బ్లూటూత్ ఓపెన్‌గా ఉంటే అవతలి డివైస్‌లు కనెక్ట్ చేసి డేటా కొల్లగొట్టవచ్చు. వాట్సాప్ ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉన్నప్పటికీ ఫోన్ ఫిజికల్ యాక్సెస్ దొరికితే చాట్‌లు చూసే అవకాశం ఉంది. అలాగే వాట్సాప్ బ్యాకప్‌లు గూగుల్ డ్రైవ్ లేదా ఐక్లౌడ్‌లో ఉంటాయిబీ ఇవి ఎన్‌క్రిప్షన్ లేకుండా ఉండటంతో ప్రమాదం ఇంకాస్త పెరుగుతుంది.

**ప్రాథమిక భద్రతా చర్యలు %-% ప్రతి ఒక్కరు పాటించాల్సిందే**

టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2%ఖీూ%) తప్పనిసరిగా పాటించాలి. నకిలీ లింక్స్‌పై క్లిక్ చేయకండి. పబ్లిక్ వైఫైలో బ్యాంకింగ్ చేయవద్దు. స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించండి. పాస్‌వర్డ్స్‌ను తరచూ మార్చండి. బ్లూటూత్, వైఫై అనవసరంగా ఆన్ పెట్టవద్దు. క్లౌడ్ బ్యాకప్‌లు ఎన్‌క్రిప్ట్ చేయండి దీనివల్ల డేటా సురక్షిగా ఉంటుంది.

డేటా అనేది నేడు వ్యక్తిగత ఆస్తి. ఇంటికి తాళం వేస్తాం, కారుకు సెక్యూరిటీ అలారమ్ పెడతాం... కానీ ఫోన్‌కు లేదా కంప్యూటర్‌కు ఎందుకు భద్రత అవసరం లేదు అని అనుకోవడం పెద్ద పొరపాటు. ప్రతి ఒక్కరూ సైబర్ హైజిన్ పాటించకపోతే, డేటా దోపిడీకి గురయ్యే అవకాశం మరింత పెరుగుతుంది. "మనకేం జరుగదు" అనే అపోహ వదిలి, ప్రతిసారి జాగ్రత్త పడటం ప్రారంభించాలి.

# ఒక్క చేత్తో సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకున్న పంత్... ధోనీ రికార్డు తెరమరుగు

- ఇంగ్లాండ్‌తో లీడ్స్ టెస్టులో రిషబ్ పంత్ అద్భుత శతకం
- 146 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో సెంచరీ పూర్తి
- టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్‌గా ధోనీ రికార్డు బద్దలు
- ఇంగ్లాండ్‌లో మూడు టెస్టు సెంచరీలు చేసిన ఏకైక విదేశీ వికెట్ కీపర్ పంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో జరుగుతున్న లీడ్స్ టెస్టు మ్యాచ్‌లో భారత యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుత శతకంతో కదం తొక్కాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన పంత్, ఇంగ్లాండ్ గడ్డపై తనదైన దూకుడైన ఆటతీరుతో చెలరేగిపోయాడు. టెస్టు మ్యాచ్ రెండో రోజైన శుక్రవారం, పంత్ కేవలం 146 బంతుల్లోనే 10 ఫోర్లు, 4 భారీ సిక్సర్ల సహాయంతో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఒంటి చేత్తో సిక్సర్ బాది శతకం అందుకోవడం ఈ ఇన్నింగ్స్‌కే హైలైట్. 44వ టెస్టు ఆడుతున్న పంత్‌కు ఇది ఏడో టెస్టు శతకం కావడం విశేషం.

### ధోనీ రికార్డును అధిగమించిన పంత్

ఈ సెంచరీతో రిషబ్ పంత్, భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును బద్దలు కొట్టాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారత వికెట్ కీపర్ బ్యాటర్‌గా పంత్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. ధోనీ తన కెరీర్‌లో 90 టెస్టు మ్యాచ్‌లు ఆడి 6 సెంచరీలు సాధించగా, అవన్నీ ఆసియాలోనే కావడం గమనార్హం. కాగా, పంత్ కేవలం 44 టెస్టుల్లోనే 7 సెంచరీలు బాది ఈ ఘనతను అందుకున్నాడు. ఇందులో మూడు సెంచరీలు ఇంగ్లాండ్‌లోనే నమోదు కాగా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో కూడా ఒక్కో శతకం సాధించాడు. ఈ ప్రదర్శనతో భారత జట్టు రెగ్యులర్ వైస్ కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లోనే పంత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

### ఇంగ్లాండ్‌లో పంత్ అరుదైన ఘనత

ఇంగ్లాండ్ గడ్డపై పంత్ నెలకొల్పిన రికార్డు మరింత ప్రత్యేకం. ఇప్పటివరకు ఏ విదేశీ వికెట్ కీపర్ కూడా ఇంగ్లాండ్‌లో ఒకటి కంటే ఎక్కువ టెస్టు సెంచరీలు చేయలేదు. అలాంటిది పంత్ ఏకంగా మూడు శతకాలు బాది చరిత్ర సృష్టించాడు. 2018లో ఇంగ్లాండ్‌లోనే తన టెస్టు అరంగేట్రం చేసిన పంత్, అదే పర్యటనలోని చివరి టెస్టులో కూడా శతకంతో మెరిసిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో పంత్ ఎనిమిది సార్లు 90 నుంచి 99 పరుగుల మధ్య అవుటవడం అతని దూకుడైన ఆటకు నిదర్శనం. గత ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా 99 పరుగుల వద్ద వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఆశించినంతగా రాణించలేకపోయిన పంత్, ఈ సెంచరీతో ఘనంగా పుంజుకున్నాడు.

### ప్రపంచ వికెట్ కీపర్లలో పంత్ స్థానం

ప్రపంచ క్రికెట్‌లో వికెట్ కీపర్‌గా అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన వారి జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ 17 శతకాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్ 12 సెంచరీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 1929 నుంచి 1939 వరకు ఇంగ్లాండ్ తరఫున ఆడిన లెస్ ఎమ్స్ 8 సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికా స్టార్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లాండ్ మాజీ కీపర్ మాట్ ప్రయర్, శ్రీలంక లెజెండ్ కుమార్ సంగక్కర, న్యూజిలాండ్ ఆటగాడు బీజే వాట్లింగ్ కూడా వికెట్ కీపర్లుగా పంత్‌తో సమానంగా 7 టెస్టు సెంచరీలు సాధించారు. పంత్ ప్రస్తుత ఫామ్ కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 7 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు.. రెండో రోజు తొలి సెషన్ ఇంగ్లాండ్‌దే





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో జరుగుతున్న లీడ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలిసారి పుంజుకుంది. రెండో రోజు తొలి సెషన్ లో నాలుగు వికెట్లు తీసి భారత్ పై ఆధిపత్యం చూపించింది. పంత్ (134), గిల్ (147) తొలి రోజు జోరు కొనసాగించినా సెషన్ చివర్లో ఇంగ్లాండ్ వరుస పెట్టి వికెట్లను తీసింది. దీంతో 3 వికెట్ల నష్టానికి 430 పరుగులతో పటిష్టంగా కనిపించిన భారత్.. లంచ్ సమయానికి 7 వికెట్ల నష్టానికి 453 పరుగులు చేసింది. క్రీజ్ లో జడేజా (4), బుమ్రా (0) ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో కెప్టెన్ స్టోక్స్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. కార్స్, బషీర్, టంగ్ తలో వికెట్ పడగొట్టారు. 3 వికెట్ల నష్టానికి 359 పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా రెండో రోజు కూడా అదే జోరు కొనసాగిస్తోంది. తొలి గంటలో గిల్, పంత్ జాగ్రత్తగా ఆడడంతో ఇంగ్లాండ్ కు వికెట్ ఏమీ రాలేదు. ఓ వైపు గిల్ డిఫెన్స్ కు పరిమితం కాగా.. మరో ఎండ్ లో పంత్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పంత్ సిక్సర్ తో 146 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ దశలో ఒక్కసారిగా భారత్ కుప్పకూలింది. తొలి మ్యాచ్ సెంచరీ హీరో గిల్ (147) బషీర్ బౌలింగ్ లో మిడ్ వికెట్ మీదుగా క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 8 ఏళ్ళ తర్వాత టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ డకౌటయ్యాడు. స్టంప్స్ కు దూరంగా వేసిన స్టోక్స్ బంతిని కరుణ్ షాట్ ఆడగా.. పోప్ డైవ్ చేసి స్టన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు. సెంచరీ చేసి ఊపు మీద కనిపించిన పంత్ (134) టంగ్ వేసిన ఇన్ స్వింగ్ డెలివరీకి ఔటయ్యాడు. లంచ్ చివరి ఓవర్ ముందు శార్దూల్ (1) ను స్టోక్స్ ఔట్ చేయడంతో భారత్ ఏడో వికెట్ కోల్పోయింది.

# డుప్లెసిస్ మెరుపు సెంచరీ.. 40 ఏళ్ళ వయసులో ప్రపంచ రికార్డ్ సమం చేసిన మాజీ సఫారీ కెప్టెన్





**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ వయసుతో సంబంధం లేకుండా టీ20 ఫార్మాట్ లో తన తడాఖా చూపిస్తున్నాడు. మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో భాగంగా 40 ఏళ్ళ వయసులో ప్రపంచ రికార్డ్ ను సమం చేయడం విశేషం. టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్ డల్లాస్ వేదికగా శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 48 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఫాఫ్ ఇన్నింగ్స్ లో 6 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ తో డుప్లెసిస్ కెప్టెన్ గా 7 సెంచరీలు పూర్తి చేసుకొని టీ20 క్రికెట్ లో ప్రపంచ రికార్డ్ సమం చేశాడు. టీ20 క్రికెట్ లో కెప్టెన్ గా అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల లిస్టులో బాబర్ అజామ్, క్లింగర్ తో సమంగా డుప్లెసిస్ నిలిచాడు. బాబర్ అజామ్ కెప్టెన్‌గా 144 మ్యాచ్‌ల్లో ఏడు టీ20 సెంచరీలు సాధించగా.. ఫాఫ్ 202 మ్యాచ్‌ల్లో ఈ ఘనతను అందుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ క్లింగర్ కెప్టెన్‌గా కేవలం 120 మ్యాచ్‌ల్లోనే ఏడు సెంచరీలు సాధించాడు. స్టార్ ఇండియన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 193 మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా ఐదు సెంచరీలతో ఈ ముగ్గురి తర్వాత స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులు చేసింది. కెప్టెన్ డుప్లెసిస్ 51 బంతుల్లో 100 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. సాయితేజా ముక్కమల్ల 24 బంతుల్లో 38 పరుగులు చేసి సూపర్ కింగ్స్ కెప్టెన్ కు మంచి సహకారాన్ని అందించాడు. లక్ష్య ఛేదనలో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ కేవలం 16.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు మాథ్యూ షార్ట్ (29 బంతుల్లో 61), ఫిన్ అల్లెన్ (35 బంతుల్లో 78) విజృంభించడంతో 22 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది.



కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్‌పై మండిపడ్డారు

# ప్యారడైజ్ లో 40 కి చొక్కా కొన్నవాడిని నేను!



నేడు స్టార్ డైరెక్టర్లగా రాణిస్తున్న వారంతా ఇండస్ట్రీలో కష్టపడి ఎదిగిన వారే. అసిస్టెంటెడ్ డైరెక్టర్గా, రైటర్లగా రకరకాల విభాగాల్లో పనిచేసి టాప్ డైరెక్టర్లగా రాణిస్తున్నవారెంతో మంది. అలాంటి వాళ్లలో బాబి అలియాస్ కె.ఎస్ రవీంద్ర ఒకరు. - పవర్- సినిమాతో దర్శకుడిగా పరిచయమైన బాబి ఎలాంటి హిట్లు ఇచ్చాడో చెప్పాల్సిన పనిలేదు. -జై లవకుశ-వెంకీ మామ-వాల్తేరు వీరయ్య-డాకు మహారాజ్- లాంటి విజయాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు.

బాబి ప్రయాణం కూడా అసిస్టెంట్ గానే మొదలైంది. అయితే ఎదిగే క్రమంలో ఇండస్ట్రీలో చాలా ఇబ్బందులు ఎదుర్కున్న విషయం తెలిసిందే. బ్యాక్ గ్రౌండ్ లేని వాళ్లంతా ఈ రకమైన సమస్యలు ఎదుర్కోవాల్సిందే. కొంత మంది దర్శకులు తన తెలివి తేటలు వాడుకుని క్రెడిట కూడా ఇవ్వకుండా మోసం చేసిన వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు. అయినా ఏ రోజు తాను ఎదురు ప్రశ్నించలేదని... తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోవడంత తప్ప వాళ్ల నుంచి ఏదీ ఆశించలేదన్నాడు. శాంతంగా పనిచేసుకుంటూ వెళ్లిపోవడమే అలవాటు చేసుకున్నట్లు తెలిపాడు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ను కూడా ఇండస్ట్రీలో ఇలా దోచుకున్న వారే. ఏకంగా తాను రాసిన కథతోనే తనకు తెలియకుండానే సినిమా తీసేసారని ఓ సందర్భంలో కొరటాల అన్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి తెలివి దోపిడీలు అన్నవి జరుగుతూనే ఉంటాయి. అవతలి వారి ట్యాలెంట్ తొక్కేయాలని ఎంత మంది ఎన్నాళ్లు ఎదురు చూసినా? దానికి ఏదో ఒక రోజు ఫుల్ స్టాప్ పడుతుంది.

అగ్ని పర్వతం బద్దలైతే సక్సెస్ రూపంలోనే ఆ బ్లాస్టింగ్ ఉంటుందని బాబి, కొరటాల చూసారు. అలాగే బాబి అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్న సమయంలో ఆకలి కష్టాలు ఎదుర్కున్నట్లు తెలిపారు. వాటిని కష్టాలు అనడం కంటే స్వీట్ మెమోరీస్ గానే వాటిని భావిస్తానన్నారు. తాను ఎక్కిన ఏ మెట్టు మర్చిపోలేదని ప్రతీ మెట్టు ఎలా ఎక్కానో తనకు ఇప్పటికీ గుర్తుందన్నారు. ఇప్పుడు కోట్ల రూపాయాలు పారితోషికం అందుకుంటున్నా ప్యారడైజ్ లో 40 రూపాయలకు చొక్కా కొన్న రోజుల్ని ఎప్పటికీ మర్చిపోనన్నారు.



అనసూయ భరద్వాజ్ బ్లూ కలర్‌లో చాలా అందంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com